# కరీంనగర్ వార్త



సోమవారం 10, అక్టోబర్ 2022 | 16 పేజీలు




సిరిసిల్లలో వైభవంగా



# రథోత్సవం

- బ్రహ్మాండ నాయకునికి భక్త నీరాజనం - పోలీసుల భారీ బందోబస్తు

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** గోవిందా...గోవిందా...అంటూ భక్తుల నామస్మరణల మధ్య శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ప్రధానమైన రథోత్సవం ఆదివారం జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో ఘనంగా జరిగింది. ఇక్కడ ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ నెల 2 నుంచి మొదలైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 12న ముగియనున్నాయి. ఆదివారం తెల్లవారుజామున ఐదుగంటలకు హోమం, 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రథముపై శ్రీ స్వామి వారిని దర్శనం చేసుకుంటారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. చిన్న పెద్ద తేడా లేకుండ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి స్వామి వారి దర్శనం కోసం ప్రజలు తరలివచ్చారు. పొరుగు జిల్లాలైన కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట,కామారెడ్డి జిల్లాల నుంచి కూడ భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. స్వామి వారిని రథంపై ప్రతిష్టించగా వేలాది మంది భక్తులు రాత్రి వరకు దర్శించుకున్నారు.

2వపేజీలో...

కాల్వ పనులు పూర్తయ్యేది



# ఎప్పుడో..?

**కోనరావుపేట, ప్రభాతవార్త:** జిల్లాకు వరప్రదాయినిగా నిలివనున్న కాళేశ్వరం 9వ ప్యాకేజీలో భాగంగా నిర్మాణం అవుతున్న మల్కపేట ప్రాజెక్ట్‌కు ఆది నుంచి పనులు జాప్యం చోటు చేసుకుంది. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సాగు నీరందించేందుకు నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ పనులు దాదాపుగా పూర్తి కావస్తున్న కాల్వల నిర్మాణాలు మాత్రం నత్తనడకన సాగుతోంది. కోనరావుపేట మండలం మల్కపేట గ్రామం వద్ద గుట్టల మధ్య 3.5 టిఎంసీల నీటి సామర్థ్యంతో 2008లో పనులు ప్రారంభించారు.



2 లో..

- నత్తడనకన సాగుతున్న మల్కపేట ప్రాజెక్ట్ కాల్వ పనులు
- ఇంకెనాళ్లకు పంట పొలాలకు నీరందేది నర్మాలకు వెళ్లే కాల్వ పూర్తి
- కాల్వ పనుల నిర్వాసితులకు అందని పరిహారం
- నిర్వాసితులు అడ్డుకోవడంతో నిలిచిన పనులు

## మహానీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి



- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహానీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. మహా కవి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణతో కలిసి పాల్గొన్నారు.

2వ పేజీలో...

## 3 రోజులుగా తిండి, నీళ్లు లేక అల్లాడుతున్నాం

# ఆదుకోండి

- దుబాయి ఎయిర్ పోర్టు వద్ద పడిగాపులు కాస్తున్న సిరిసిల్ల యువకులు
- స్పందించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్
- తక్షణమే స్వదేశానికి రప్పించాలంటూ విదేశాంగ శాఖకు లేఖ రాసిన బండి సంజయ్

16 లో..



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** విదేశీ ఉద్యోగ మోజులో పడి దుబాయిలో మోసపోయి స్వదేశానికి రాలేక విలవిల్లాడుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన యువకుల మొరపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ స్పందించారు. తక్షణమే ఆ యువకులను స్వదేశానికి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలంటూ విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులను కోరారు.

# సిరిసిల్లలో వైభవంగా రథోత్సవం





మొదటి పేజీ తరువాయి

భక్తులకు దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండ పోలీసులు, ఆలయ సిబ్బంది, పాలకవర్గం తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. మూడు వైపుల నుంచి ఎక్కి దిగడానికి ఏర్పాట్లు చేశారు. సుమారు ఐదు గంటల ప్రాంతంలో దేవాలయం నుంచి రథోత్సవం మొదలవగా ఆరు గంటల వరకు భక్త జన నీరాజనల మధ్య సాగింది. పవర్‌లూం టెక్స్‌టైల్, హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణిలు స్వామి వారిని దర్శించుకున్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండ పోలీసులు బారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధానమైన రథోత్సవం ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు, ఆలయ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అద్యక్షులు ఉప్పుల విఠల్‌రెడ్డి, దర్మకర్తలు అల్లాడి సరస్వతి శ్రీనివాస్, మామిడాల రమణ, కత్తెర సంతోషిణి, కోడం శ్రీనివాస్, ఆలయ ఈఓ సిహెచ్ రాంమోహన్‌చారి పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## కాల్వ పనులు పూర్తయ్యేది ఎప్పుడో..?

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాజెక్ట్ పనులన్నీ పూర్తి చేసుకోని 2018 నాటికి పూర్తి కావాల్సి ఉండేది. కానీ ఇప్పటి వరకు నిర్మాణాల ప్రక్రియ కొనసాగుతోంది. దీనికంటే వెనుక ప్రారంభించిన కాళేశ్వరం ప్యాకేజీ 10,11,12 పూర్తి చేసుకున్నప్పటికి 9వ ప్యాకేజీ పనులు మాత్రం పూర్తి చేసుకోవడం లేదు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని నాలుగు మండలాలకు 86 వేల ఎకరాలకు సాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడుతోంది. ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల జిల్లాలోని సింగసముద్రం వరకు 18 కిలో మీటర్ల కాల్వ పనుల ఆరేళ్ల క్రితమే పూర్తి అయ్యాయి. కానీ ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలు మాత్రం పూర్తి కాకపోవడం కాంట్రాక్టర్,అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది.అందులో కుడి ప్రధాన కాల్వ నిర్మాణం సాగుతుండగా, ఎడమ ప్రధాన కాల్వ పనులు ప్రారంభించకపోవడం పలు అనుమానాలు కలిగిస్తుంది. కుడి ప్రాధన కాల్వ 12.2 కిలో మీటర్లు ఉండగా, అందులో కాల్వల మీద కల్వర్టులు, లైనింగ్ పనులు పూర్తి కావాల్సి ఉంది. ఈ కాల్వ నిర్మాణం కోసం దాదాపు 55 ఎకరాల వరకు భూమి రైతుల నుంచి భూమిని సేకరించారు. కానీ మల్కపేట గ్రామశివారు నుంచి కుంట సమీపం నుంచి కాల్వ వెళ్లుతుండగా రైతులు అడ్డుకున్నారు. ఇప్పటికే ప్రాజెక్ట్ నిర్మాణంలో భూములన్నీ కొల్పోయామని, ఉన్న కుంట దగ్గర ఉన్న భూమిని తీసుకోవద్దని కాల్వ పనులను అడ్డుకున్నారు. దీంతో కాల్వ పనులకు బ్రేక్ పడింది. తమకు పరిహారం అందించాలనీ పలుమార్లు దర్నాలు, రాస్తారోకోలు చేశారు. అయినప్పటికి ప్రభుత్వ నుంచి ఎలాంటి హామీలు రాకపోవడంతో రైతులు



కాల్వ పనులను అడ్డుకున్నారు. నెలలు గడుస్తున్న పనులు ప్రారంభం కాకపోవడంతో చేసిన కాల్వలోకి వర్షపు నీరు వచ్చి చేరింది. పనులు ప్రారంభించేందుకు రైతులు అడిగిన న్యాయమైనా నష్టపరిహారం అందించేందుకు కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదనీ భూ నిర్వాసితులు ఆరోపిస్తున్నారు.ప్రాజెక్ట్ పనులు దాదాపు పూర్తి కావచ్చిన, కుడి కాల్వ పనులు మధ్యలోనే నిలిచిపోగా, ఎడమ కాల్వ పనుల ఊసే లేకుండా పోయింది. ఈ యేడాది ప్రాజెక్ట్ ప్రారంభిస్తామని అధికారులు చెప్పిన మాటలు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. ఈ నిర్మాణ పనుల కాలపరపతి జూన్‌తో ముగియడంతో డిసెంబర్ వరకు పొడగించారు. అయినప్పటికి డిసెంబర్ కల్లా పూర్తి అయ్యేటట్టు కనిపించడం లేదు. ఇప్పటికైనా కాల్వ పనుల అడ్డంకులను తొలగించి, పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





## మహానీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

మహాకవి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజల్వన చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హైందవ దర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండాల్సిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి, ఇడిఎస్‌సి కార్పొరేషన్ మధుసూదన శర్మ, జిల్లా ఫిషరీస్ అధికారి భాస్కర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులున్నారు.




## ఆస్తి కోసమే కన్న తల్లిని హత్య చేయించిన కసాయి కూతురు

- సూత్రదారులు అల్లుడు,కూతురే
- రామకృష్ణాపూర్ కాలనీలో మహిళ హత్య కేసు ఛేదించిన ఎల్‌ఎండీ పోలీసులు
- 48గంటల్లో నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన రూరల్ ఏసీపీ....తడ్రా కరుణాకర్‌రావు



**తిమ్మాపూర్,ప్రభాతవార్త :** ఆస్తి కోసం ఎంతటి ఆఘాయిత్యానికైనా ఒడిగడుతున్నారనడానికి తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలో సంచలనం సృష్టించిన గుజ్జుల సులోచన(49) హత్య నిదర్శనం, ఆమె పేరిట ఉన్న ఆరెకరాల భూమిని కాజేసేందుకు అల్లుడే(కూతురు భర్త)అత్తను అంతమొందించాడు. ఇందుకు కూతురు కూడా సహకరించడం విషాదకరం, గురువారం అర్ధరాత్రి జరిగిన ఈ హత్య మిస్టరీని ఎల్‌ఎండీ పోలీసులు 48గంటల్లో ఛేదించారు. సూత్రధారులతోపాటు పాత్రదారులను, సుపారీ తీసుకుని హత్య చేసిన ఇద్దరినీ అరెస్ట్ చేశారు. రామకృష్ణాపూర్ కాలనీలో ఈ నెల 6న అర్ధరాత్రి గుజ్జుల సులోచన(49) హత్యకు గురైన విషయం విధితమే, భర్త చేస్తున్న వ్యాపారాల్లో వచ్చిన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించడానికి కన్నకూతురు తేజశ్రీ తల్లి హత్యకు సహకరించింది. భర్త మరణానంతరం రామకృష్ణాపూర్ కాలనీలోని స్వగృహంలో తల్లి రాధవ్వతో సులోచన నివాసం ఉంటోంది. ఆమెకు సుమారు ఆరు ఎకరాలకు పైగా భూమి ఉంది. దాని విలువ దాదాపు 12కోట్లకు పైగానే ఉంటుంది. సులోచన ఏకైక కూతురు తేజశ్రీ 2016లో (ఆరేళ్ల క్రితం) తల్లికి ఇష్టం లేకుండా ఇదే రామకృష్ణాపూర్ సమీపంలోని ఉపజ్ఞ హోమ్స్‌కు చెందిన కొమ్మెర అరుణేందర్‌రెడ్డిని ప్రేమ వివాహం చేసుకుంది. తేజశ్రీ భర్త చేపల చెరువు వ్యాపారం, స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడుతూ నష్టపోతూ వస్తున్నాడు. ఈ క్రమంలో తనకు ఎదురైన ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కించడానికి కొంత ఆస్తిని అమ్మి ఇమ్మంటూ కూతురు తేజశ్రీ తల్లిపై ఒత్తిడి తీసుకువస్తోంది. అయితే అందుకు తల్లి ఒప్పుకోలేదు. మారోవైపు సులోచన తన అన్న కూతురు అయినా కొమ్మెర మనీషాను పెంచుకుంటోంది. సులోచన ఆస్తి మొత్తం మనీషాకు ఇస్తుందేమో అని భావించిన అల్లుడు, కూతురు సులోచనను చంపాలనుకున్నారు.

### మామ సహకారంతో....

తల్లిని చంపాలని నిర్ణయించుకున్న కూతురు, అల్లుడు అందుకు తేజశ్రీ మామ కిష్టారెడ్డి సహాకారం తీసుకున్నారు. హత్య ప్లాన్‌ను ఆయనకు వివరించారు. దీంతో ఆయన ఇందుకు సహాయపడే వ్యక్తుల కోసం ఆరాతీశారు. గతంలో నేర చరిత్ర కలిగి ఉండి ప్రస్తుతం ఇదే ప్రాంతంలోని ఉపజ్ఞ హోమ్స్‌లో అద్దెకు ఉంటూ జలవనం సాగిస్తున్న శనిగరపు ఆరవింద్‌ను పరిచయం చేసుకున్నాడు.ఈ హత్యకు సంబంధించిన పథకాన్ని అరుణేందర్‌రెడ్డి ఆయనకు వివరించాడు. సులోచనను హత్య చేస్తే చేపల చెరువు వ్యాపారం అప్పగిస్తానని ఆశ చూపాడు. దీంతో అరవింద్ ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కొచ్చన్న ఆలోచనతో హత్యకు అంగీకరించాడు. అరవింద్‌పై గోదావరిఖని ప్రాంతంలో రెండు క్రిమినల్ కేసులు ఉన్నాయి. కాగా అరవింద్ ఇటీవలే కరీంనగర్ కు వచ్చి నివాసం ఉంటున్న మరోనేర చరితుడు నాగిరెడ్డి నికిత్ సహాయం తీసుకున్నాడు. పండుగ వేళ ప్లాన్ అమలు..అరుణేందర్‌రెడ్డి పథకం అమలు చేసేందుకు అరవింద్, నికిత్ దసరా పండుగ వేళ అమలు చేయాలని నిర్ణయించుకున్నారు. అరుణేందర్‌రెడ్డి తేజశ్రీ ముందుగా అనుకున్న ప్రకారం పండుగ కోసమని తేజశ్రీ తల్లి సులోచన వద్దకు వెళ్లి పండుగ తర్వాతి రోజు కూడా అక్కడే ఉంది. ఈ క్రమంలో హత్యకు ఇదే మంచి సమయమని భావించి భర్తకు సమాచారం అందించింది. అరుణేందర్‌రెడ్డి అరవింద్, నికిత్‌ను 6వ తేదీ అర్ధరాత్రి సులోచన ఇంటికి పంపించాడు. తేజశ్రీ తలుపు తీయడంతో దుండగులు లోపలికి వెళ్లి సులోచనపై కత్తులతో విచక్షణారహితంగా పొడిచి హతమార్చారు. అడ్డువచ్చిన రాధమ్మపై కూడా దాడిచేశారు. తర్వాత దుండగులు బయటకు వెళ్లేందుకు కూడా తేజశ్రీ సహకరించింది. తర్వాత భర్తకు సమాచారం అందించి ఏమీ తెలియనట్లు ఏడుస్తూ కూర్చుంది. దీంతో అరుణేందర్‌రెడ్డి వెళ్లి రాధమ్మను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించాడు.

### 48గంటల్లో ఛేదించిన పోలీసులు...

సులోచన హత్య కేసును 48గంటల్లోనే ఎల్‌ఎండీ పోలీసులు ఛేదించారు. ఈ హత్య సంఘటనపై పలు కోణాల్లో విచారణ జరుగుతున్న పోలీసులు మృతురాలు తల్లి ఈ సంఘటనలు గాయపడిన రాధమ్మను విచారిస్తూన్న క్రమంలో ఆసక్తికర విషయాలు వెలుగు చేసాయి. గతంలో హత్యకు గురైన తన కూతురు మనవరాలు ఆమె భర్త వాళ్ళ కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి రాబట్టుకునేందుకు జరుగుతున్న సంఘటనలను వివరించింది. ఈ హత్య సంఘటనలో లభించిన పలు సాంకేతిక ఆధారాలతో నిందితుడు అరుణేందర్‌రెడ్డి కదలికలపై నిఘా ఉంచి అతని భార్య తేజశ్రీని అదుపులోకి తీసుకొని విచారించగా వాస్తవాలు అంగీకరించారు. ఈ హత్యకు సంభంధం ఉన్న ఇతర నిందితులు శనిగరపు అరవింద్, నాగిరెడ్డి నికిత్, కొమ్మర కృష్ణారెడ్డిలను ఉపగ్న హోమ్స్ లో అరెస్ట్ చేశారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, రెండు ద్విచక్రవాహనాలు, ఒక కారు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# ఎన్‌టీపీసీ బూడిదను ఉచితంగా సరాఫరా చేయాలి : బ్రిక్స్ యజమానులు

రామగిరి, అక్టోబర్ 09, ప్రభాతవార్త

రామగుండం ఎన్‌టీపీసీ బూడిదను ఇటుకల తయారీదారులకు యధావిధిగా ఉచితంగా సరాఫరా చేయాలని రామగిరి మండల బ్రిక్స్ యజమానులు డిమాండ్ చేశారు. ఆదివారం రామగిరి మండలంలోని నాగేపల్లి క్రాస్ రోడ్‌లో గల బ్రిక్స్ లో రామగిరి,కమాన్‌పూర్ బ్రిక్స్ యజమానులు సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం ఎన్‌టీపీసీ యజమాన్యం గతంలో బూడిదను ఇటుకల తయారీలో ఉపయోగిస్తే ఇటుకల్లో క్వాలిటీ ఉంటుందని బూడిదను ఉచితంగా తీసుకెళ్ళి వాడుకోవాలని అనేక సందర్భాల్లో యజమాన్యం ఇటుకల తయారీ దారులకు నచ్చ చెప్పిందన్నారు. దీంతో పాటు 15 ఏళ్లనుంచి ఉచితంగా ఇటుకల తయారీదారులకు ఎన్‌టీపీసీ ఉచితంగా బూడిదను అందిస్తుందని అన్నారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్రిక్స్ యజమానులు రామగుండం ఎన్‌టీపీసీ బూడిదను వాడకంకు దీంతో యజమానులు ముందుకు వచ్చి ఇటుకలను తయారు చేస్తూ ఉపాధిని పొందుతున్నారని అన్నారు. అంతే కాకుండా అనేక మందికి స్వయంగా ఉపాధిని కల్పిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఎన్‌టీపీసీ బూడిదను టెండర్ ద్వారా మాత్రమే సరఫరా చేయడంతో ఇటుకల తయారీ దారులు బతుకులు ప్రశ్నార్థకంగా మారాయని అన్నారు. ఎన్‌టీపీసీ యజమాన్యం వేంటనే టెండర్ ద్వారా కాకుండా గతంలో వలే ఇటుకల తయారీ దారులకు ఉచితంగానే మానవతా దృష్టితో అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇటుకల తయారీ దారుల,అదే విధంగా ఈ ప్రాంతంలో అనేక మందికి స్వయంగా ఉపాధిని దృష్టిలో ఉంచుకొని అతి తక్కువ ధరతో అందించాలని అన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. రామగిరి ఈ కార్యక్రమంలో రామగిరి,కమాన్‌పూర్ బ్రిక్స్ యజమానులు రుంగు నర్సయ్య గౌడ్, నాడెం లింగయ్య, నల్లవెల్లి శంకర్, ముత్యాల సురేష్, ఎరవేన భూమయ్య, తాడూరి అంజయ్య, బీమాగాని నర్సయ్య, మైదం జయన్న, బొల్లంపల్లి జగన్ గౌడ్, రామిండ్ల మనోహర్ తదితరులున్నారు.



# ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించిన బీఎస్పీ నాయకులు

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గుట్ట సమీపంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని బహుజన సమాజ్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కాదాసు మహేందర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు దత్తత గ్రామమైన రుద్రంగిలో గుట్టకు ఆనుకొని ఆరోగ్య ఉపకేంద్రాన్ని నిర్మించడంతో ఇటీవల భారీ వర్షాలకు గుట్టపై ఉన్న బండరాళ్లు కూలడం జరిగిందని, కొందరు వ్యక్తులు గుట్టను ఆక్రమించుకున్నట్లు పేర్కొన్నారు. అదే ప్రదేశంలో నాణ్యత లోపంతో పంచాయతీ పాలకవర్గం, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు, ఎమ్మెల్యే వారి స్వలాభం కోసమే నిర్మించారని ఆరోపించారు. భవిష్యత్తులో అట్టి గుట్టపై ఉన్న బండరాళ్లు ఆరోగ్య ఉపకేంద్రంపై కూలే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. పాలకవర్గం, అధికార పార్టీ కుమ్మక్కై ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఎమ్మెల్యే ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించి తగిన చర్యలు చేపట్టకపోతే బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దర్శనం గంగాధర్, నియోజకవర్గ కోశాధికారి దయ్యాల ఉదయ్, రుద్రంగి మండల అధ్యక్షుడు కట్కూరి శంకర్, మండల ఉపాధ్యక్షుడు గుడిసె గంగరాజం, మండల కోశాధికారి సుంచు అనిల్ కుమార్, ఎక్జిక్యూటివ్ మెంబర్ ముద్దల భూమయ్య, రుద్రంగి మండల సోషల్ మీడియా ఇంచార్జి ఎనగందుల రాకేష్, సెక్టార్ కార్యదర్శులు కాదాసు అనిల్, లింగాల రవి, ఎనగందుల సతీష్, సీనియర్ నాయకులు కట్కూరి రమేష్, నాయకులు దయ్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభవంతులైన విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలి

### -సర్పంచ్ దండిగ గంగు రాజన్న

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ప్రతిభవంతులైన విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ దండిగ గంగు రాజన్న తెలిపారు. ఆది వారం మండలంలోని వాల్గొండ గ్రామంలో గ్రామానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన పిజి విద్యార్థి పెనుగంటి సంధ్యారాణి, త్రిబుల్ ఐటిలో సీటు సాధించిన బర్రె సృజనలను ఆదివారం గ్రామా పంచాయితీ, గ్రామ కమిటిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు మున్ముందు గ్రామానికి మరింత పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శాతం సుజాత, నరేష్‌రెడ్డి, ఎన్నిగంటి రాజేంధర్, లింగాల రాజేంధర్, బొల్లారం శేఖర్, ఉంగరాల సంతోష్, పవన్, సుధాకర్, పాతర్ల లక్ష్మి రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో కాన్షీరాం వర్ధంతి

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ దాదాసాహెబ్ కాన్షీరాం 16వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాన్షీరాం చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేస్తూ బహుజన రాజ్య స్థాపనకై ఉద్యమించిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గుడిసె గంగరాజం, మండల కోశాధికారి సుంచు అనిల్ కుమార్, మండల ఎక్జిక్యూటీవ్ మెంబర్ ముద్దల భూమయ్య, రుద్రంగి మండల సోషల్ మీడియా ఇంచార్జి ఎనగందుల రాకేష్, సెక్టార్ కార్యదర్శులు కాదాసు అనిల్, లింగాల రవి, ఎనగందుల సతీష్, సీనియర్ నాయకులు కట్కూరి రమేష్, నాయకులు దయ్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట - బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ మధ్య సైదాబాద్ రైల్వే గేట్‌కి దగ్గరలో వొడ్నాల సతీష్ (31) సైదాబాద్ గ్రామానికి చెందిన వ్యక్తి ఆదివారం ఉదయం రైలు కిందపడి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి తెలిపారు. దాదాపు 15 సంవత్సరాల నుండి మతిస్థిమితం సరిగలేక తిరుగుతూ బహుశా రైలు పట్టాలపై వెల్లుచుండగా ఏదో గుర్తు తెలియని రైలు బండి ప్రమాదవశాత్తుగా ఢీకొనడం వలన మృతి చెంది ఉంటాడని, మృతుని తండ్రి ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి తెలిపారు.

## ఘనంగా చేగువేర వర్ధంతి వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



చేగువేర 55వ వర్ధంతి వేడు కలను ఆదివారం మంథనిలో బెజ్జంకి డిగంబర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. స్తానిక అంబేడ్కర్ చౌరస్తాలో చేగువేర చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు ఆర్పి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి చేగువేర అని ఆయన అన్నారు. క్యూబా దేశానికి స్వాతం త్ర్యం తీసుకవచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన స్పూర్తిగా యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయుకలు బూడిద తిరుపతి, వేల్పుల సురేశ్, మంథని లింగయ్య, చిరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## నిరంతరంగా తెలంగాణ ప్రభుత్వ ఆదాయానికి గండి

రామగిరి, అక్టోబర్ 09, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు నిరంతరంగా వచ్చే లక్షల్లో ఆదాయంకు అక్రమ ఇసుకాసురులు నిత్యం అధికారుల కళ్ళుకప్పి గండి కొడుతూనే ఉన్నారు. ఫలితంగా నిత్యం తెలంగాణ ప్రభుత్వంకు లక్షల్లో నష్ట జరుగుతోంది. అంతే కాకుండా రామగిరి మండలంలో వివిధ గ్రామాల్లోని అవసరం పేద ప్రజలకు మంథని, ఖమ్మంపల్లి, గుంజపగుడు, ప్రాంతాల్లోంచి అక్రమంగా సరఫరా చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. గత కొద్ది 10 రోజులుగా సంబంధిత అధికారుల నిఘాతో అడ్డుకట్ట వేసినప్పట్టికీ మళ్ళీ యధావిధిగా అక్రమ ఇసుకాసురులు నిత్యం అధికారుల కళ్ళుకప్పి గండి కొడుతున్నారు. దీనికి సంబంధిత శాఖలోని కొందరు కింది స్థాయి సిబ్బంది చేతివాటంతోనే ఈ అక్రమ ఇసుకాసురులు నిత్యం రవాణా చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మరీ సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టుకొని ఏ విధంగా అడ్డుకుటారో.? అక్రమ ఇసుకను పూర్తిస్థాయిలో ఏ విధంగా అరికట్టుతారో.? సంబంధిత శాఖలోని కొందరు కింది స్థాయి సిబ్బంది చేతివాటంకు ఏ విధంగా అడుకట్ట వేస్తారో.? కొద్ది రోజులు వేచి చూడాలి.

## నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కస్తూరి రవి సద్దుల బతుకమ్మ రోజు పూలకోసం చెరువులో దిగి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు,ఉన్న ఇల్లు కూలిపోగా వేరే ఇంటిలో అద్దెకుంటున్నారు. విషయం తెలిసిన బుగ్గారం మండల కేంద్రానికి చెందిన జక్కుల లింగన్న 5 వేల రూపాయలు, భారతపు గంగాధర్, కప్పల మల్లేష్, తాడేపు పృథ్వి, గొబ్లాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ తమవంతుగా 10 వేల రూపాయలు ఆ కుంటుంబానికి ఆర్థికసాయంగా ఆదివారం వారి ఇంటి వద్ద అందజేశారు. వారు మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇల్లు వీరి కుటుంబానికి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఇంటి నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ రవీంద్ర చారి

ఓదెల, ప్రభాత వార్త:



కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన కాగితాల రవీంద్ర చారి మల్యాల గ్రామం నుండి తన ఆటోలో సుల్తానాబాద్‌కి వెళ్తుంటే గోపరపల్లి గ్రామానికి వచ్చే సరికి రోడ్డుమీద ఒక పర్సు పడిపోయి ఉన్నది అట్టి పర్సు పోత్కపల్లి పోలీస్ వారికి ఇవ్వగా పర్సు పోగొట్టుకున్న వ్యక్తి విజయ్ అని పిలిపించి పర్సును అందజేశారు. ఆ పర్సులో 2వేల రూపాయలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు, వర్జినల్ ఆధార్ కార్డు, చెక్కులు ఉన్నాయని, దొరికిన పర్సును ఇచ్చి నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ కాగితాల రవీందర్ చారిని ఎస్ఐ లక్ష్మణ్, ఏఎస్ఐ రియాజ్ అహ్మద్‌లు అభినందించారు.

## కొవ్వొత్తులతో ఘనంగా కొమురం భీం వర్ధంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం హరిపురం గ్రామంలో ఆదివాసీల హక్కులకోసం అలుపెరుగని పోరాటం చేసి, అమరుడైన శ్రీ కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆదివాసీ గిరిజన ఆత్మగౌరవ ప్రతీక, స్వయంపాలన కోసం ప్రాణత్యాగం చేసి విరాత్వాన్ని చూపిన దీరోత్తముడు అని అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క, జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఒక్క గిరిజనులే కాకుండా యావత్ భారతావనికి ఉద్యమ స్ఫూర్తిని నింపిన ఉద్యమకారుడు అని, గిరిజన ఆరాధ్య మహానేత కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా వారికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కసారపు ఐలయ్య గౌడ్, తుమ్మల చంద్రయ్య, అమ్ముల మల్లయ్య, తోట రాజ కొమురయ్య, మకోటి ఓదెలు, గరవేని రమేష్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## శానగోండ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మృతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని శానగోండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏపూరి శ్రీనివాస్ గౌడ్ (55) తెల్లవారుజామున మరణించారు. ఏపూరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మండలంలో చురుకైన పాత్ర పోషించి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా కొనసాగాడు. గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అందరితో ఎంతో సోదర భావంతో మేదిలారని, వీరి మరణం పట్ల శానగోండా గ్రామస్థులు కన్నీరు మున్నీరైన్నారు. వీరి పార్థీవ దేహానికి గ్రామ సర్పంచ్ గుంటి సునీత శ్రీనివాస్, ఎంపిటిసి జీల తిరుపతి, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## వర్ధంతి కార్యక్రమంలో రామగిరి నాయకులు

రామగిరి, అక్టోబర్ 09, ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు తల్లిదండ్రుల మొదటి వర్థంతి కార్యక్రమంలో రామగిరి మండలంలోని నాయకులు పాల్గోన్ని వారికి




నివాళ్ళు అర్పించారు. ఆదివారం రామగిరి మండలంలోని పన్నూరు గ్రామంలో జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు తల్లిదండ్రుల (సంవత్స రికం) మొదటి వర్థంతి కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న రామగిరి ఎంపిపి ఆరేళ్ళి దేవక్కతో పాటు మండలంలోని నాయకులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు పలువురు ఉన్నారు.

## బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన ఆకుల రాజేందర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్‌ను కరీంనగర్ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో మెరిట్ సాధించిన విద్యార్థులకు పట్టణంలోని మోచీ సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. పదవ తరగతిలో 9.7 సాధించిన ఓటరికారి కీర్తి, ఇంటర్‌లో 437 సాధించిన ఓటరికారి మిత్రజలను సన్మానించి, ప్రోత్సా కాలను అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు రాచర్ల నారాయణ మాట్లాడతూ భవిష్యత్తులో విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి రాణించి తల్లిదం డ్రుల పేరును నిలబెట్టాలనా న్నరు. ఎస్సె స్సీ, ఇంటర్‌లలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్స రం ప్రోత్సా హకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్ష, కార్యదర్శులు రమేష్, రాజు, సంఘ నాయకులు ప్రసాద్, సాయిలు, పోచయ్య, రాజేంద్రప్రసాద్, సాయికృష్ణ, రాజబోస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యువకుని రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళా పట్టణంలోని ప్రవీణ నర్సి ంగ్ హోంలో చికిత్స పొందుతుంది. కాగా ఆమెకు చికిత్స నిమిత్తం బి-పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు తెలపడంతో ప్రవీణ్ నర్సి ంగ్ హోం ల్యాబ్ టెక్నీషియన్ రుద్ర సురేష్ చొరువతో కోరుట్ల సేవాదళ్ సభ్యుడు శివకుమార్ అనే యువకుడు రక్తదానం చేసి ఆదుకున్నాడు. శివకుమార్ ఈ రక్తదానంతో ఇప్పటి వరకు 12సార్లు రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకున్ని సేవాదళ్ అధ్యక్షుడు, టీఆర్ఎస్ యూత్ కార్యదర్శి పుప్పాల నాగరాజు, ఆస్పత్రి సిబ్బంది, రోగి బంధువులు, ఆస్పత్రి వైద్యులు అభినందించారు.

## ఎక్కల్‌దేవి రాకేష్‌కు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



మిషన్ భగీరథ రెగ్యులారిటీ జాతీయ అవార్డు అందుకున్న ఎక్కల్‌దేవి రాకేష్‌ను ఎక్కల్‌దేవి వంశస్థులు స్థానిక పద్మశాలీ సంఘ భవనంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలీ సంఘ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ రాకేష్ ఇలాంటి అవార్డులు మరిన్ని సాధించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్, పద్మశాలీ సీనియర్ సిటీజన్ అధ్యక్షుడు ఎక్కల్‌దేవి గంగాధర్, పద్మశాలీ సంఘ అధ్యక్షుడు జక్కుల ప్రసాద్, యూత్ అధ్యక్షుడు ఎక్కల్‌దేవి నవీన్, స్థానిక కౌన్సి లర్ ఎంబేరి నాగభూషణం, రాష్ట్ర నాయకులు గుడ్ల మనోహర్, గడ్డం మధు, ఆడెపు మధు, ముల్క ప్రసాద్, హరిప్రసాద్, వాసం భూమానందం, విశ్వనాథం, లక్ష్మీపతి, అశోక్, కొత్త సురేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో ప్లెలేట్స్ దానం చేసిన యువకుడు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని మన హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సత్తమ్మ అను మహిళకు ఓ పాజిటివ్ ప్లేలేట్స్ ఎక్కించాలని వైద్యులు చెప్పడంతో పెషెంట్ సభ్యులు డోనార్ కోసం ప్రయత్నించగా బోయవాడకు చెందిన వాల్గొట్ నరేష్ స్పందించి బ్లడ్ బ్యాంక్‌కి వెళ్ళి ప్లెలేట్స్ అందజేశారు. అత్యవసర సమయంలో ప్లేలెట్ స్ దానం చేసిన వాల్గొట్ నరేష్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు, పెషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# కోరుట్ల వార్త

## గ్రంథాలయ చైర్మెన్‌ను కలిసిన నాయకులు

చొప్పదండి ప్రబాతవార్త:



జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అనిల్‌కుమార్ గౌడ్‌ను చొప్పదండి మండలానికి చెందిన పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు టిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షులు వెల్మశ్రీనివాస్ రెడ్డి, మాజీ మండలశాఖ అధ్యక్షులు గడ్డం చుక్కారెడ్డిబందారపు అజయ్‌కుమార్ గౌడ్,టిఆర్ఎస్‌నాయకులు లంక లక్ష్మణ్ తదితరులు ఆయనను కలిసిపుష్ప గుచ్చం అందజేసి మాట్లాడారు. ఆయన హయంలో గ్రంథాలయాలు మరింత అభివృద్ధి చెందు తాయనిఅన్నారు. టిఆర్ఎస్ అదినేత సరియైన నాయకునికి పట్టం కట్టారని అన్నారు.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

### -ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కొత్తూరి సదానందం

చొప్పదండి ప్రబాతవార్త:



నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి డా. బి.ఆర్. అంబేద్కర్ పేరును పెట్టాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కొత్తూరి సదానందం అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందని అన్నారు. దళిత సామాజిక వర్గాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు సమన్వయం చేసిన మహానుబావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు. దళిత జాతిలో పుట్టి ప్రపంచం గర్వించదగిన రీతిలో కీర్తిని గడించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పెరు పేట్టాలని అన్నారు. ఆయన సేవలను గుర్తించి పేరు పెట్టాలని లేకుంటే దళిత సంఘాల ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా కాన్షిరాం వర్ధంతి

చొప్పదండి ప్రబాతవార్త:



పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘం యువజన అద్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో కాన్షిరాం వర్దంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తోడేటిరత్నం, చాకుంట సర్పంచ్ పెద్ది శంకర్, కౌన్సి లర్ కొత్తూరి మహేష్, అంబేద్కర్‌జాతీయ ఆవార్డుగ్రహీత సముద్రాల అంజయ్య, మాచర్ల పాల్, శంకర్, ఆనంద్, సురేందర్, శ్రీనివాస్, హరీష్, కర్నాకర్, చింటు, నాగరాజు, ప్రవీణ్, వెంకటేష్, తదితరులు పాల్గోన్నారు.

## మల్యాలలో మహర్షి వాల్మీకి జయంతి

మల్యాల, ప్రభాత వార్త:

మానవతా విలువలను, ఉన్నత ఆదర్శాలను, సీతరాముల జీవితాన్ని మానవాళికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి మహర్షి వాల్మీకి అని మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్ అన్నారు. ఆదివారం వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు నాగరాజు, మనోజ్, రైతుబంధు అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# వర్కింగ్ జర్నలిస్టులందరికి డబుల్ బెడ్ రూములు ఇవ్వాలి

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి కాయితి శంకర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి కాయితి శంకర్ ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి వేతనాలు లేకుండా సామాజిక బాద్యతతో సమాజ శ్రేయస్సు కొరకు ,ప్రభు త్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వాలకు అందిస్తూ అనునిత్యం ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని ఎండనకా, వాననకా జర్నలిస్టులు కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వార్తా సేకరణలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎన్నో విపత్కర పరిస్థితులను ఎదుర్కొని జర్నలిస్టులు తమ యొక్క కుటుంబాలను పోషించుకోవడమే ఈ రోజుల్లో కష్టతరంగా మారిందని, చిన్నపెద్ద తేడాలు



లేకుండా అందరికి డబుల్‌బెడ్ రూం అందించి జర్నలిస్టుల శ్రేయస్సుకు పాటుపడాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రి కొప్పుల ఈశ్వర్, కలెక్టర్‌లు చొరవ తీసుకొని వెంటనే డబుల్ బెడ్ రూంలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల భారీ వర్షాలు కురిసిన సందర్భంలో వార్తా సేకరణకు బోర్నపల్లి కుర్రు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వరదులు కొట్టుకెట్టుకపోయి మృతి చెందిన జర్నలిస్ట్ జమీర్ కుటంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు.

## దోస్త్ ద్వారా డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభం

**అడ్మిషన్ల ఫ్లెక్సీని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల జగిత్యాల వారు దోస్త్ ద్వారా డిగ్రీ కోర్సులలో ప్రవేశం కొరకు ప్రత్యేక పేస్ అడ్మిషన్లు ప్రారంభమైన సందర్భంగా కళాశాలలో అందించే కోర్సుకు, వసతుల గురించి ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అడ్మిషన్ల ఫ్లెక్సీని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి ఉన్నదని, జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశం కల్పిస్తారని, బిసి స్టడీ సర్కిల్ డిజిటల్ లైబ్రరీ వర్చువల్ క్లాస్ రూం, డిజిటల్ బోర్డు ద్వారా పాఠ్యాంశాల బోధన, అదునాతన ప్రయోగశాల జిమ్ము, రన్నింగ్ ట్రాక్ ఇలా అనేక సౌకర్యాలతో ఉత్తమ విద్యా బోధనకు అవసరమైన అన్ని సదుపాయాలు ఉన్నాయని, ఈ నెల 11 లోపు విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రవేశం పొందాలని కొందరు సరైన అవగాహన లేక దూర ప్రాంతాలలో ప్రవేశం పొంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కళాశాలకు ఐఎస్ఓ, న్యాక్ బి, హరిత మిత్ర అవార్డు, ఎన్ఐఆర్ గుర్తింపు ద్వారా డిగ్రీ కళాశాల ప్రాచార్యం పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. అశోక్, అద్యాపకులు వేణు, ప్రకాష్, గోవర్ధన్, డా. రాజేశం, డా. రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :




మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో ఆదివారం ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కోరుట్ల బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని ఈ మిలాద్ ఉన్ నబీ వేడుకలు జరుపుకుంటామని తెలిపారు. ఆయన ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను బోధించారని పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సర్వ మానవాళి సంక్షేమం కోసం ఆయన కృషిచేశారని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సిఐ వెంకటేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, కోఆప్షన్ మెంబర్ సర్వర్ ఆలీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీరు, యంఎ అంజాద్ పాషా, షేక్ అన్వర్, అబ్దుల్ రఫీక్, అబ్దుల్ రజాక్, షేక్ పర్వేజ్, రమీజ్ అహ్మద్, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారోత్సవాల్లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ స్వాగత్ ఫంక్షన్‌హాల్‌లో జగిత్యాల పట్టణ నూర్‌భాషా(దూదేకుల)సంఘం నూతన కార్యవర్గ ప్రమణ స్వీకార కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం ఎమ్మెల్యే గారిని సన్మానించిన కార్యవర్గ సభ్యులు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ శాంతికి కృషి చేసిన మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు అని అన్నారు. నూర్‌భాషా కులస్తుల్లో అత్యదికంగా పేద వారు ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులమతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను బలపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. కరోననా వల్ల కొంత అభివృద్ధి ఆలస్యమైనా ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణలో అభివృద్ధి చేసామని అన్నారు. మైనార్టీల కోసం మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేశామని వాటిని ఉపయోగించుకోవాలని అన్నారు. నూర్‌భాషా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మొహమ్మద్ బాబు జానీ, హసీనా, సోకురా బి, జగిత్యాల అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, కార్యవర్గ సభ్యులు, టిఆర్ఎస్‌వి పట్టణ అధ్యక్షులు ఎంఎ ఆరీఫ్, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గోలి మోహన్‌ను కలిసిన హన్మాజీపేట గ్రామ ప్రజలు

వేములవాడ రూరల్, ప్రభాతవార్త :



డాక్టర్ గోలి మోహన్‌ను ఆదివారం వేములవాడ రూరల్ మండల ప్రజలు కలిశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ మాకు చదువుకున్న ఉదో ్యగ అవకాశాలు రావడం లేదని, ఉన్నత చదువులు చదువుకోవాలన్నా ఆర్థిక స్థోమత లేదని ఇలాంటి పరిస్థితిలో మీ దగ్గరకు వచ్చామన్నారు. డాక్టర్ గోలి మోహన్ స్పందిస్తూ వేములవాడ నియోజకవర్గ యువతను కాపాడుకుంటానని అన్నారు. విద్య, ఉపాధి ఆర్థిక ఎదుగుదల అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే బాగుంటుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నిర్వహించే జాబ్ మేళాలలో చదువుకున్న యువత పాల్గొని ఉద్యోగాలు సాధించాలని, యువత అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు.

## బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించిన ఘనత కాన్షీరాందే

కొడిమ్యాల ప్రభాత వార్త:



బిఎస్పీ కరీంనగర్ జిల్లా ఇంచార్జి నల్లాల రాజేందర్ బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు చొప్పదండి అసెంబ్లీ అధ్యక్షులు మహంకాళి తిరుపతి అధ్యక్షతన కొడిమ్యాలలో కాన్షీరాం 17వ వర్ధంతినిఘనంగా నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతథిగా జిల్లా ఇంచార్జ్ నల్లాల రాజేందర్ గారు అసెంబ్లీ ఇంచార్జ్ మంద రవీందర్‌తో కలిసి హాజరైన ఆయన మాటాడుతూ ఈ దేశంలో అసెంబ్లీమెట్లు ఎక్కని అనేక కులాలకు రాజ్యాధికారాన్ని అందించిన ఘనత కాన్షీరాం గారికే దక్కిందన్నారు. మినీ ఇండియాగా పేర్కొన్న ఉత్తరప్రదేశ్‌కు ఒక చమార్ దళిత మహిళను ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షీరాంకే దక్కిందన్నారు. ఇవాళ మునుగోడులో ఉన్న టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లు 10 శాతం లేని రెడ్డిలకు టికెట్లు ఇస్తే 50 శాతం ఉన్న బిసిలకు టికెట్ ఇచ్చిన ఘనత బిఎస్పీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు మాంకాళి తిరుపతి జిల్లా మహిళా కోకన్వీనర్ ఇరుగురాళ్ళ స్వప్న, అసంబ్లీ కార్యదర్శి శనిగరపు నరేష్, కొడిమ్యాల్ మండల కన్వీనర్ బెక్కం మధు, గంగాధర సెక్టార్ అధ్యక్షులు గజ్జెల సతీష్, వెదిర సెక్టార్ కార్యదర్శి కాశపాక తిరుపతి బిఎస్పీ నాయకులు కొలపురం సాయిశివ, పెంట రామయ్య, తుమ్మల పవన్, జలంధర్, చందు, నిఖిల్, నితిన్, శీను, గుఱ్ఱం మల్లేశంగౌడ్, మొండయ్య, కొత్తరారి శేఖర్, మొండయ్య, కొత్తరారి ఏలియా మరియు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీణవంక మండలంలో భారీ వర్షం

**- ఆందోళనలో అన్నదాతలు**

వీణవంక, ప్రభాత వార్త:

రైతులు ఆరుగాలం శ్రమించిన వరి, మొక్కజొన్న, పత్తి పంటలు చేతికందే సమయంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనము కారణంగా ఆదివారం భారీ వర్షం కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## కళాకారుల అడహక్ కమిటీ కన్వీనర్‌గా సోమినేని బాలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ రూరల్ సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య అడహక్ కమిటీ కన్వీనర్‌గా సోమినేని బాలు ఎన్నికయ్యారు. ఆదివారం నాడు వివిధ కళా సంస్థల కళాకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోకన్వీనర్లుగా బొడ్డు నారాయణ, కొత్తూరి దేవదాస్‌లను నియమించారు. ఈ సమావేశంలో జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు యెల్లా పోశెట్టి, గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా కోకన్వీనర్లు వారాల దేవయ్య, కీసర నరసింగం తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త



# టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి భారీ మెజారిటిలో గెలవడం ఖాయం

**-కోరుట్ల శాసన సభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

**-మునుగోడు నియోజకవర్గం నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో ఇంటింటి ప్రచారం**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టితో గెలవడం ఖాయమని కోరుట్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంచార్జి గ్రామమైన నారాయణపురం



మండలంలోని పుట్టపాక గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో సమావేశమయి దిశానిర్దేశం చేశారు. టిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను గ్రామస్థులందరికి వివరించాలన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్న సత్యాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వారికి సూచించారు. ఓటు అడిగే నైతిక హక్కుల కూడా ప్రతిపక్షాలకు లేదని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న టిఆర్ఎస్ పార్టీకి ఆ హక్కు అర్హతలు ఉన్నాయని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా సిఎం కెసిఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసు కున్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వారికి వివరిస్తూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నియోజకరవ్గ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి బోయ వాల్మికి కుటుంబ సభ్యులు ఆదివారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోయహక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచుల నర్సయ్య మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్పించి, రిజర్వేషన్‌లను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బోయ కులాస్థులను చిన్నచూపు చూస్తూ ఎస్టి జాబితాలో చేర్చనందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేసే జయంతి వేడుకలను బహిష్కరించి ఎవరి గ్రామంలో వారే చేసుకుంటున్నామని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి బోయ కులాస్థులను ఎస్టి జాబితాలో చేర్చాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు పెనుకుల మల్లేష్, వాల్మీకి బోయ సంఘం గ్రామ అధ్యక్షుడు పెనుకుల మనోహర్, చంద్రయ్య, చుంచుల చంద్రయ్య, ప్రవీణ్, నర్సయ్య, రాజం, తదితరులు పాల్గొన్నారు.

**వెంకట్రావుపేట గ్రామంలో...**

మండలంలోని వెంకట్రావుపేట గ్రామలో వాల్మీకి బోయ కుల సంఘ నాయకుల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శోభయాత్ర ఘనంగా నిర్వహించి వాల్మీకి ఆలయం వద్దకు వెళ్ళి అక్కడ వాల్మీకి మహర్షికి ప్రత్యేక అభిషేకం పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగుల మమత, వాల్మీకి బోయకుల సంఘ నాయకులు రాజు, శ్రీనివాస్, వెంకటేష్, చిన్న వెంకయ్య, నాయకులు జోగుల రాజేష్, చంద్రశేఖర్, శ్రీహరి, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షిరామ్ జయంతి వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మాన్యవార్ కాన్సీరామ్ జయంతి వేడుకలను బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ బిఎస్పి పార్టీ వ్యవస్థాపకుడు మాన్సీరామ్ కాన్సరామ్ బహుజనులైటువంటి బిసి, ఎస్సి, ఎస్టి మత మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదల కోసం రాజ్యాధికారం కోసం దేశమంతటా సైకిల్ యాత్ర చేసి ప్రజలను చైతన్యవంతం చేశాడని కొనియడారు. కాన్సీరాం ఆశయాలకు అనుగుణంగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్.ప్రవీన్‌కుమార్ బిసిలకు 70 సీట్లు వచ్చే విధంగా ఎన్నికల్లో కేటాయిస్తాననడం సంతోషకరమన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అగ్రవర్ణాలకు టికెట్లు కేటాయిస్తే బిఎస్పి బిసిలకు కేటాయించిందని వచ్చే ఎన్నికలో ఉచిత వైద్యం, విద్య, ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు ఇళ్ళు లేని వారికి ఇళ్ళు, నిరుపేదలకు ఎకరం భూమి ఇవ్వడమే బిఎస్పి మెనిఫెస్టో అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు లక్ష్మణ్, భీమన్న, అమర్, రమేష్, పాషా, వన్నెల గంగారాం, ప్రమోద్, జయంత్, సుమంత్, మణికంఠ, ప్రభాకర్, లక్ష్మినర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గాయకురాలిగా హిమజ శర్మ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మయూరి ఆర్ట్స్, విశ్వం వరల్డ్ రికార్డ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 153వ గాంధీ జయంతి వేడుకల సందర్భంగా అందజేసే ఫ్రౌడ్ ఆఫ్ ఇండియన్ టాలెంట్ అవార్డ్స్ 2022లో ఉత్తమ గాయని అవార్డ్సుకు పట్టణానికి చెందిన గాయకురాలు హిమజ శర్మ ఎంపికయ్యారు. ఈ అవార్డును ఈనెల 16న రవీంద్ర భారతి హైదరాబాద్‌లో అందజేయనున్నారు. ఈ అవార్డుకు హిమజ ఎంపిక కావడం పట్ల జనహితం స్వచ్ఛంద సంస్థ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## భాధిత కుటుంభాలకు పరామర్శ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని దోమలకుంట గ్రామానికి చెందిన బత్తిని సంతోష్ ప్రమాధవశత్తు సంపులో పడి మృతి చెందగా, సుద్దపల్లి అనవేని పోచయ్య, శ్రీరామ్ నర్సయ్య , వెంగళాయిపేటలో గసికంటి పోషవ్వ ఆనారోగ్య కారణాలతో మృతి చెందగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంభాలకు ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ భాస్కర్, బీసీ సెల్ అధ్యక్షులు సింగసాని స్వామి, నాయకులు సురకంటి సత్యనారయణ రెడ్డి, తోట మల్లేశం, దేశెట్టి లక్ష్మీరాజం, తొట్ల గంగాధర్, బండారి సతీష్, గంగయ్య, శ్రీరామ్ అంజయ్య, వినోద్, ఆశయ్య, తిరుపతి, రమణారెడ్డి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రబాతవార్త:



చొప్పదండి పట్టణంలో అత్యంత ప్రసిద్ధి కలిగిన శివకేశవ ఆలయ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న జ్ఞాన సరస్వతిఆలయానికి విరాళం అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లాలోని రెడ్డికాలనీకి చెందిన దొంత శైలజ సురేందర్ దంపతులు 55,555/- రూపాయలను ఆలయ నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్బంగా జ్ఞాన సరస్వతివేల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ డిసెంబర్ 9న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఉందని దాతలు స్వచ్ఛందంగా ముందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, గుర్రం ఆనందరెడ్డి, సంబోజి శేఖర్, నేవూరి ప్రేమ్ సాగర్, సంబోజి బానుహర్ష, దొంత శివాన్స్, దొంత అణన్య, తదితరులు పాల్గోన్నారు.

## నూతన కార్యవర్గానికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మున్నూరుకాపు సంఘం నూతన అధ్యక్షులు దారం చందు, ప్రధాన కార్యదర్శి పొంచెట్టి రాకేష్‌లకు మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షులు పొంచెట్టి చంద్రయ్య, ఉపాధ్యక్షులు తోట శ్రీనివాస్, కోశాధికారి ఉలిసే ప్రసాద్, డైరెక్టర్లు పొంచెట్టి నర్సయ్య, లోలపు నారాయణ, తోట రమేష్, పుల్లూరి లింబయ్య, చెట్టిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలను అదర్శంగా తీసుకోవాలి

**టిపిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మహాకవి వాల్మీకి సహా మహనీయుల జీవితాల అదర్శంగా తీసుకొని వారి అశయ సాధన దిశగా కృషి చేయాలని తెలంగాణ టెక్ట్‌టైల్స్ కార్పోరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ గుడూరి ప్రవిణ్ అన్నారు. అదివారం జిల్లా సమీకృత కార్యాలయంలో వాల్మికి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హైందవ దర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణన్ని రచించారిని, రామయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని పేర్కొన్నారు. రామాయణం ద్వారా అదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు మానవ సంబంధాల విలువలను మహాకవి మనందరికి బోదించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ న్యాలకోండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, అర్‌డివో శ్రీనివాస్‌రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మోహన్ రెడ్డి డిపిఅర్‌వో దశరథం, ఎమార్వో విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో...**

మున్సిపల్ కార్యాలయంలో కాన్షిరాం జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాన్షిరాం వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని పాతబస్టాండ్ నేతన్న విగ్రహం వద్ద బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవార్ కాన్షిరాం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అన్నల్‌దాస్ భాను అధ్వర్యంలో చిత్రపటానికి పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం అసెబ్లీ నియెజకవర్గం ఇంచార్జి లింగంపల్లి మధుకర్ మాట్లాడుతూ భారతదేశంలో అసమానతల సమాజన్ని జోడించి రాజ్యధికారంలో భాగస్వాములుగా మలిచిన మహోన్నతమైన రాజకీయ ఉద్దండు అని కొనియాడారు. దేశ వ్యాప్తంగా బిసి, ఎస్సి, ఎస్టి మైనార్టి ప్రజలకు రాజ్యాధికారం దిశగా నడిపేందుకు జీవితం అర్పించారని అన్నారు. తెలంగాణలో కాన్షిరాం అశయ సాధనకు దిశగా అర్ఎస్ ప్రవిణ్ బడుగు బలహీన వర్గల ప్రజల అభ్యనతికి కృషి చేస్తాడాని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వినర్ అరకల రమేష్, కోక్కుల రాజు, అనిల్, లక్ష్మణ్, నరేందర్, భాను, రవి, అంజనేయిలు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బిజిగిరి షరీఫ్ దర్గాలో మీలాద్ ఉన్ నబీ వేడుకలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** మీలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా బిజిగిరి షరీఫ్ దర్గా వద్ద కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఖురాన్ పఠనం, ఫాతేహా ఖ్వానీ, మిఠాయిలు పంచిపెట్టారు. మొహమ్మద్ ప్రవక్త జీవితం మానవాళికి ఆదర్శం అని మొహమ్మద్ ప్రవక్త బోధనలతో ప్రపంచశాంతి నెలకొంటుందని ప్రజలు సన్మార్గాన్ని ఎంచుకోవాలని, ముస్లీం మత గురువు మౌలానా హషీమ్ రజా బోధించారు. ముస్లీం మత గురువు మౌలానా నౌమన్ హష్మీ మాట్లాడుతూ.... మానవాళి మనుగడకు మహోన్నత జీవన విధానాన్ని ఇస్లాం బోధనలకు మహోన్నత జీవన విధానాన్ని ఇస్లాం బోధనలకు ఖురాన్ సందేశాలను బోధించిన మొహమ్మద్ ప్రవక్త జీవితం ఆదర్శం అని అన్నారు. ఈ సృష్టి ప్రళయాంతం వరకు మానవాళిని ఆదర్శం అని అన్నారు. ఈ సృష్టి ప్రళయాంతం వరకు మానవాళిని వక్ర మార్గం నుండి సన్మార్గం వైపు నడవాలని ఆయన కోరారు. అల్లాహ్ పంపిన అంతిమ ప్రవక్త మొహమ్మద్ ముస్తాఫా సల్లేల్లాహుఆలై వసల్లం అని ఆయన జన్మించిన మాసం రబ్బీవుల్ అవ్వల్ పురస్కరించుకుని వక్ర మార్గం నుండి సన్మార్గం వైపు నడవాలని ఆయన కోరారు. ఆబాది జమ్మికుంటకు చెందిన ఆల్ నూరే మదినా మదర్సా



విద్యార్థులచే ఖురాన్ పఠనం, ఫాతేహా ఖ్వానీ నిర్వహించడం జరిగినది. దర్గాలోని సమాధులకు చాదర్లు కప్పి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మత గురువులు మౌలానా యాసీన్, ఖాజా పాషా, దర్గా కమిటి అధ్యక్షులు మహామ్మద్ ఇక్బాల్, దర్గా కమిటి ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ కరీం, మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, కార్యదర్శి మొహమూద్‌తో పాటు దర్గా ముజావర్లు మొహమ్మద్ అబ్బాస్, సర్వర్, గౌడ్, చాంద్, అల్తాఫ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ మండలంలో బిజెపి కార్యకర్తల సమావేశం

- అధికారమే లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలి
- జగిత్యాల నియోజకవర్గ బిజెపి నాయకులు - డా.ఎడమల శైలేంధర్ రెడ్డి

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని నరసింహ స్వామి గుట్ట వద్ద భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గ బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డి హాజరై తుంగూర్‌లో జెండా ఆవిష్కరణ చేసి బీర్‌పూర్ గుట్ట నరసింహ స్వామి టెంపుల్ వద్ద కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శైలేంధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.నరేంద్రమోడి చేస్తున్న పథకాలను ప్రజలలోకి తీసుకురావల్సిన భాద్యత కార్యకర్తలదేనని,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మ్యాడ జనార్ధన్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రమేష్,మండల ఉపాధ్యాక్షులు దుంపేట మల్లేషం,యువమోర్చా అధ్యక్షులు రంగు వంశీకృష్ణ,కిసాన్ మోర్చ అధ్యక్షులు ఆడెపు సత్తన్న,దళిత మోర్చా అధ్యక్షులు నారపాక ప్రభాకర్,ఎస్టీ గిరిజన



మోర్చా చిక్రం మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బూట్ల మార్కాండేయ శక్తి కేంద్రాల ఇంచార్జి రఘువిరరెడ్డి,మండల ఇంచార్జి పిల్లి శ్రీనివాస్,సారంగాపూర్ మండల అధ్యక్షుడు ఎండబెట్ల అరుణ్‌కుమార్,యువమోర్చ దీటి వెంకటేష్, కార్యవర్గ సభ్యుడు బందెల గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- పాఠశాల 10వ తరగతి టాపర్స్‌కు బంగారు పథకాలు బహుకరిస్తాం
- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేంధర్ రెడ్డి

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చదువులమ్మ ఒడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడిమ్యాల 1983-84 సంవత్సర బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని ప్రాచీన పుణ్య క్షేత్రమైన నల్లగొండ శ్రీ లక్ష్మినర్సింహ స్వామి దేవస్థాన కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ప్రతి సంవత్సరం కొడిమ్యాల పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు పరీక్షల సామాగ్రితో పాటుగా వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురు టాపర్లకు మోడల్స్ నందజేస్తున్నట్లు అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ బ్యాచ్‌కు సంబందించిన విద్యార్థుల కుటంబాలకు ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధిని సమకూర్చుతున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేంధర్ రెడ్డి వెల్లడించారు.గతంలో కూడా నలుగురు కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



అందజేసినట్లు తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో అధ్యక్షులు జి.రవినందన్‌రావు, ఉపాధ్యాక్షులు కె.రమేష్,సిహెచ్ వెంకటలక్ష్మి, ఎస్.సతీష్‌రావు, జి.నర్సయ్య, సిహెచ్ మహేంధర్‌రావు, కె.గంగాచారి, ఎ.జనార్ధన్ పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ ఇసుక దందా

- లక్షల్లో ప్రభుత్వ ఖజానాకు గండి - మామూళ్ల మత్తులో అధికారులు
- పట్టుకున్నారు వదిలేశారు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట,మోట్లపల్లి,కిష్టంపేట్ గ్రామాల్లో అక్రమ ఇసుక దందా కొనసాగుతోంది. ఆదివారం వేకువ జామున మోట్లాపల్లి లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలు మైనింగ్ అధికారులు పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఏమైందో కానీ మళ్లీ 11 గంటల ప్రాంతంలో వదిలేశారు. అయితే మామూలు ముట్టగానే పట్టుకున్న లారీని వదిలేసినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. పై మూడు గ్రామాల్లో గత కొన్ని రోజులుగా యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా నడుస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. అయితే కిష్టంపేట్,మీర్జంపేట్ గ్రామాల్లో ఆదివారం రాత్రంతా పదులకొద్ది అక్రమ ఇసుక లారీలు లోడింగ్‌తో హైదరాబాదుకు వెళ్లినప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని అందులో ఉన్న మర్మమేంటని పలువురు కాగా ఈ నెల 1న తహసీల్దార్ అనుపమరావు మీర్జంపేట్‌లో అక్రమంగా నీలవ చేసిన 18 లారీల ఇసుక డంప్‌లు స్వాధీన పరుచుకున్న అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులు మాయమయ్యాయి. గ్రామస్థులు సమాచారం మేరకు అక్రమ ఇసుకనిల్వలపై ఈనెల 1న తహసీల్దార్ అనుపమరావు గ్రామంలో పర్యటించి 18 లారీల అక్రమ ఇసుక నిల్వలను స్వాధీన పరుచుకున్నారు. స్వాధీన పరుచుకున్న అక్రమ ఇసుక నిల్వలను మైనింగ్ అధికారులకు అప్పజెప్పారు. కాగా కొందరు గ్రామస్థులు ఓదెలు మండలానికి చెందిన ఓ వ్యక్తితో కలిసి అక్రమ నిల్వ చేసిన ఇసుక డంపులను రాత్రి వేళల్లో లారీల ద్వారా హైదరాబాదుకు తరలించి లక్షల సొమ్మును పోగు చేసుకున్నట్లు సమాచారం.అక్రమ నిల్వచేసిన ఇసుక 18 లారీల నిల్వ ఉన్నట్లు తహసీల్దార్ గుర్తించారు. ఈ ఇసుక డంపులు అధికారులకు తెలియకుండా ఎలా మాయమైనట్లు పలువురు చర్చించుకుంటున్నారు. లక్షల సొమ్ము అక్రమ మార్కుల పాలు అవుతుంటే అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని పలువురు పేర్కొన్నారు.చోద్యం చూస్తున్న అధికారులు ఇప్పటికైన అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపుల మాయంపై విచారణ జరిపి ఆ ఇసుక డంపులు మీర్జంపేట నుండి జంప్ పై ఎక్కడ నిల్వగా చేరాయో,వాటి ద్వారా ప్రభుత్వఆనికి వచ్చిన ఆదాయం ఎంతనో తెలియాల్సి ఉందని పలువురు పేర్కొంటున్నారు.



# సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు సిద్ధంగా మునుగోడు ప్రజలు

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు మునుగోడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం మునుగోడు నియోజక వర్గం చందురూ మండలం బంగారిగడ్డల ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న సిఎం కెసిఆర్‌ను ప్రజలందరూ విశ్వసిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సిఎం కెసిఆర్ పాలనే శ్రీరామ రక్షని అన్నారు. సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మునుగోడులో బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయని అన ఆనరు. మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు చెంపచెల్లుమనే సమాధానం చెప్పి బిఆర్ఎస్‌కు పట్టం గడుతారని అన్నారు. మునుగోడు ప్రజలందరూ తెరాసా అభ్యర్థి కారు గుర్తుకు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## పెంచిన మున్సిపల్ పన్నులపై రౌండ్‌టెబుల్ సమావేశం



**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ప్రభుత్వం పెంచిన మున్సిపల్ పన్నులపై రౌండ్‌టెబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఇల్లు, దుకాణం, గోడౌన్‌లపై ఇష్టారితుల పెంచిన పన్నులపై బిజెపి ఆధ్వర్యంలో రౌండ్‌టెబుల్ సమావేశంనిర్వహించగా ఇంటి యజమానులు,వ్యాపారులు, రైతులు పాల్గొని పన్నుల పెరుగుదలపై తీవ్రస్థాయిలో అసహానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయితి నుండి మున్సిపాలిటిగా మారిన క్రమంలో మున్సిపాలిటిగా ఉండాల్సిన వసతులు, సౌకర్యాలను ఏర్పాటు చేసిన తర్వాత ఐదేండ్లకు మున్సిపాలిటిగా ఏర్పాటు చేసేవారని ఈ క్రమంలో గ్రామ పంచాయితి మున్సిపాలిటికి మద్యస్తంగా ఇంటిపన్నులు విదించేవారని అన్నారు. మున్సిపాలిటిగా మార్చి పాత మున్సిపాలిటిలు, కార్పోరేషన్లలో విదించే పన్నులతో సమానంగా బువన్ సర్వే పేరిట అసబందమైన కొలతలను తీసుకున్నారని అన్నారు. నివాస ఇండ్లను వాణిజ్య సముదాయలుగా గోడౌన్‌లుగా బువన్ సర్వేలో నమోదు చేసి ఇంటిపన్నులను పదింతలు పెంచడం సరికాదని అన్నారు. పన్నులను తగ్గించకుంటే అందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు డిసిఓ గుర్రం ఇంద్రసేనారెడ్డి, బిజేపి పట్టణ అద్యక్షులు బత్తిని ప్రశాంత్, కొల్లూరి ఆనందం, కటుకం మల్లికార్జున్, గుర్రం మల్లారెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి, నాంపెల్లి బాబు, దూస లక్ష్మినర్సయ్యా, అమిరిశెట్టి రత్నాకర్, కల్లెం తిరుపతిరెడ్డి, మెరుగు ఓదెలు, చెట్టిపల్లి కిషన్, ఎన్నం మునిందర్, గుండేటి వెంకటరమణ, ఇప్పనపల్లి రాజేశం, రొడ్డవేణి రాజు, బొద్దుల కోటేశ్వర్, వరాలనర్సయ్యా, గోవులకొండ లక్ష్మినారాయణ, సామల వేణు, రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి

- చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన - జెడ్పి చైర్‌పర్సన్‌దావ వసంత సురేష్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శ్రీ ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ మానవతా విలువలను,ఉన్నతమైన ఆదర్శాలను రామాయణం అడుగడుగునా మనకు బోదిస్తుంది.రామాయణ మహాకావ్యాన్ని మానవాళికి అందించి సీతారాముల జీవితాన్ని ప్రపంచానికి పరిచయం చేసి ధర్మస్థాపన గావించిన ఆదికవి వాల్మీకి అని అన్నారు.నేడు రామకావ్యం వెలుగుల్లో మానవాళి సుబిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికి శ్రీ మహర్షి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామాల్లో గుడుంబా మళ్లీ గుప్పుమంటోంది

**- నిద్రావస్థలో ఆబ్కారీ అధికారులు**




**వెల్గటూర్,ప్రభాతవార్త :** గుడుంబా కట్టడికి ప్రభుత్వం గుడుంబా తయారుదారులను గుర్తించి వారి జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయ మార్గాలు చూపి ఉపాధి కల్పించినప్పటికి కొంతకాలంగా తగ్గుముఖం పట్టినా తిరిగి యధావిధిగా గ్రామాల్లో గుడుంబా అమ్మకాలు ప్రారంభమయ్యాయి.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని పలు గ్రామాల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది.మద్యం ధరలు అధికంగా పెరగడం,వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈత,తాటికల్లు ఉత్పత్తి కూడా తక్కువ మోతాదులో ఉత్పత్తి కావడంతో దీనిని ఆసరాగా చేసుకొని కొందరు గుట్టుగా గుడుంబా అమ్మకాలు సాగిస్తూ సొమ్ముచేసుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.గతంలో ఈ గుడుంబా మహమ్మారి వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డ దాఖాలాలు ఉన్నాయి.మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అమ్మకాలు విరివిగా సాగుతున్నట్లు తెలుస్తోంది.మద్యానికి బానిసై తక్కువ ధరలో దొరికిన గుడుంబాను తాగేందుకు మందుబాబులు నాటు సారా వైపు మొగ్గు చూపుతున్నారు.ప్రతి రోజు మండలంలో దాదాపుగా లక్షల్లో ఈ వ్యాపారం జరుగుతుందని తెలుస్తుంది.ఈ గుడుంబా,ఎక్కడి నుండి గ్రామాల్లోకి వస్తుందనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది.క్షేత్రస్థాయిలో ఆబ్కారీ అధికారుల పూర్త స్థాయి పర్యవేక్షణ లేకపోవడం,ఉన్న కొద్ది పాటి సమాచారంతో గుడుంబా తయారీ స్థావరాలపై దాడి చేసి నాంకేవాస్తే కేసులు నమోదు చేయడం వల్ల కూడా అమ్మకాలు మరింత ఊపందుకున్నాయని పలువురు అంటున్నారు.గ్రామాల్లో గుడుంబా ఏరులై పారుతున్న ఆబ్కారీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాగా ఈ గుడుంబా నిర్వహిస్తున్న వ్యక్తులు సంబందిత అధికారులతో లోయపకారి ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల స్వేచ్ఛగా తమ అమ్మకాలు సాగిస్తున్నారని వదంతులు వినిపిస్తున్నాయి.

# కులాలకు అతీతంగా హిందూ సమాజం సంఘటితం కావాలి

**- సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కులాలకతీతంగా హిందూ సమాజం సంఘటితం కావాలని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు.సామాజిక సమరసతా వేదిక జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల ప్రాంతంలోని దుర్గ శరన్నవరాత్రోత్స వాల నిర్వాహకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అత్యంత భక్తిశ్రద్దలతో దుర్గ శరన్నవరాత్రోత్స వాలను విజయవంతంగా నిర్వహించిన మంటప నిర్వాహకులను జ్ఞాపికలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ అసురీ శక్తుల మీద దైవీశక్తుల విజయానికి సూచికంగా విజయదశమి ఉత్స వాన్ని నిర్వహిస్తుంటామని తెలిపారు.పది రోజుల పాటు శక్తి స్వరూపిణి అమ్మవారిని పూజించి విజయదశమి రోజు ఆయుధ పూజ చేయడం ద్వారా శక్తిని ఉపాసిస్తామని,చెడుపై మంచి సాధించే విజయమే విజయదశమి అని వివరించారు.కులాలకు అతీతంగా హిందూ సమాజం సంఘటితమైనప్పుడే మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడబతాయని తెలిపారు. హిందూ దర్మాన్ని, సంస్కృతిని, సాంప్రదాయాలు కాపాడబడతాయని తెలిపారు. హిందూ ధర్మాన్ని బలహీనపరిచేందుకు దేశంలో ఎన్నో రకాల కుట్రలు జరుగుతున్నాయని, అలాంటి కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. హిందూ సమాజంలో అంటరానితనం అనే జ్యాడ్యాన్ని తొలగించి ప్రతి ఒక్కరు సమరసతా భావంతో మెలగాలని సూచించారు.అనంతరం హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం వివిధ రంగాలలో కృషి చేస్తున్న వ్యక్తులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సామాజికి సమరసతా వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుతోట వెంకటరమణారెడ్డి,జిల్లా అధ్యక్షులు కనికరం లచ్చన్న, అధ్యక్షుడు చిట్ల గంగాధర్, సూర్యనారాయణ, గంగాధర్, భూమారెడ్డి, దుర్గమాత ఉత్స వ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికేట్ల ప్రధానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** విశ్వహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకున్న 3 టీములు 40 మంది మహిళలలకు ఆదివారం సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా కాళేశ్వరం, సుందిళ్ల బ్యారేజీ ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ అంబటి అర్చన సంతోష్ రావు పాల్గొని శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్లను అందజేశారు. ప్రధాన వక్తగా విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సహాయ కార్యదర్శి, విహెచ్‌పి దక్షిణ భారత కన్వీనర్, ట్రస్ట్ సభ్యులు గుమ్మళ్ల సత్యం తమ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి దక్షిణ భారత కన్వీనర్, జాతీయ సహాయ కార్యదర్శి సత్యం, జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్, కుట్టు మిషన్ శిక్షకురాలు ఆరెల్లి మమత,మాతృశక్తి సంయోజిక జ్యోతి, విఠల్ చారి, ఇస్సంపల్లి వెంకన్న, మోడెం సురేందర్, నేరెడు కొమ్ము వెంకటస్వామి, బండ సమ్మన్న, నగర కార్యదర్శి అడిగొప్పుల రాజు, భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, నగర కార్యదర్శి ములుకుంట్ల శ్రీనివాస్, మద్దెల శ్రీనివాస్ భవానీ, లలిత, మంగ, రజిత, వంద, రేష్మ, శారద, ప్రియ, మహిళలు, ట్రస్ట్ కార్యకర్తలు తదితరులున్నారు.



# కార్మికున్ని ఓదార్చిన గౌతం



**రామగిరి, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న సింగరేణి ఈపి ఆపరేటర్ గండి శ్రీనివాస్‌ను టీబీజీకేఎస్ ఆర్జీ3 ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య పరామర్శించారు. వివరాల్లోకి వేళ్ళితే ఆదివారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2లో ఈపి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న గండి శ్రీనివాస్ (మైన్స్ కమీటి మెంబర్) ఇటీవలే అనారోగ్యంతో (రక్త కణాలు తగ్గి) కరీంనగర్ ప్రైవేట్ ఆసపత్రిలో చికిత్సలను పొందుతున్నారు. ఈ క్రమంలో టీబీజీకేఎస్ ఆర్జీ3 ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య పరామర్శించారు. అనతరం ఆయన ఆరోగ్యా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన త్వరగా కోలుకొని ఇంటికి రావాలని అంకాక్షించారు. ఆయన వేంట నాయకులు జీఎం కమీటి మెంబర్ దేవ శ్రీనివాస్, ఓసిపి2 ఫిట్ సెక్రటరీ వేముల రవి శంకర్, బేవర్క్‌షాపు ఫిట్ సెక్రటరీ భోగం పూర్ణకర్‌లున్నారు.

# మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర అందరికీ ఆదర్శం

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర అందరికీ ఆదర్శమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.ఆదివారం జగిత్యాల పట్టణంలోని స్పైసీ కిచన్ హాల్లో జమాతే ఇస్లామి హింద్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మహమ్మద్ ప్రవక్త అందరికి ఆదర్శం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచానికి శాంతిని బోదించడానికి మహమ్మద్ ప్రవక్త పాటుపడ్డారని,మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఇంత మంచి కార్యక్రమాన్ని జమాతే ఇస్లామీ హింద్ నిర్వహించడం అభినందనీయమన్నారు.మహమ్మద్ ప్రవక్త మానవాళికి మార్గదర్శి అని,ఆయన తన ప్రవచనాలతో మానవాళిపై అద్భుత ప్రభావం చూపించారన్నారు.అనంతరం ప్రజలందరికి మిలాద్ ఉన్ నబీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులు ఇమాద్ ఉద్దీన్ ఉమైర్,షోయబుల్ హాక్,గౌస్ ఉర్ రహమాన్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముద్దం ప్రభాకర్,సీనియర్ న్యాయవాది బండ భాస్కర్ రెడ్డి,జిల్లా టియుడబ్ల్యూజె అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు,ఫజల్ ఉల్లా బైగ్,సలహాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విడిసిల అజామాయిషి ఇంకాన్నేళ్ళు

**- మాట వినకుంటే సామాజిక బహిష్కరణ...?**

**- ఇసుక దందా, బెల్టుషాపులపై పెత్తనం వారిదే**

**- అవగాహన కల్పించాల్సిన అధికారులు ఎక్కడ...?**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి డివిజన్‌లోని పలుగ్రామాలలో విడిసి (గ్రామాభివృద్ధి కమిటి)ల పెత్తనం హద్దులు దాటుతుంది. గ్రామాల్లో అన్ని తామై చలాయిస్తుండడంతో ప్రజాల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సైతం డమ్మీలుగా మారిపోతున్నారు. విడిసి నిర్ణయాలలను ఎవరైనా ఉల్లంఘించిన, గౌరవించకపోయిన సామాజిక బహిష్కరణ, భారీగా జరిమానా వంటి తదితర కఠిన శిక్షలను విధిస్తున్నారు. బహిష్కరణ గురైన వ్యక్తిని, వారి కుటుంబంతో ఎవరైనా మాట్లాడినా, సహాయ సహకారాలు అందించిన వారికి అలాంటి శిక్షలే అంటూ బెదిరింపు తీర్మానాలు చేస్తున్నారు. గ్రామాభివృద్ధికి ఆదాయం కోసం చట్టవ్యతిరేకమైన బెల్టుషాపుల నిర్వహణ కోసం అక్రమ ఇసుక రవాణా కోసం గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నారు. అనాధికార లైసెన్స్‌లను జారీ చేస్తూ భారీ మొత _ంలో సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామంలో వచ్చే ఆదాయ వనరులను విడిసి సభ్యులు తమ గుప్పిట్లో పెట్టుకుని ప్రజాప్రతినిధులను, అధికారులను డమ్మీలుగా మార్చేస్తున్నారు. విడిసిల ముసుగుతో గ్రామాలలో గ్రామాభివృద్ధి కమిటి సభ్యుల చేష్టలకు బలవుతున్న వారు ఎందరో ఉన్నారు. చికెన్, కూల్ డ్రింక్స్, పెట్రోల్ వంటి నిత్యావసరాలను సైతం వేలం పాటలు నిర్వహించడంతో నిర్వహకులు తమ ఇష్టాను సారంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

### విడిసి సభ్యులుగా ఎవరుంటారు...?

గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ఆ గ్రామంలోని అన్ని కులాలకు చెందిన వ్యక్తులను కమిటిలో సభ్యులుగా చేరతారు. దీంతో సమాంతర పాలన కొనసాగుతుంది అనేది వారి ఉద్దేశ్యం. ఏ ఒక కులము ఎక్కువ, తక్కువ కాకుండా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటారు.

**చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఆధికారుల తీరు...!**

విడిసి అనేది చట్టబద్దత లేని సంఘం, విడిసిల ఏర్పాటుకు ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు అనేది అక్షర సత్యం. విడిసిలపై, వారి పెత్తనంపై సంబంధితాధికారులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భవిష్యత్‌లో ప్రజలు నష్టపోకుండా ఉండడానికి గ్రామ గ్రామాన అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఆధికారుల తీరు ఉందని పలువురు భావిస్తున్నారు. ఎక్కడైనా ఘటనలు జరిగితే కొన్ని రోజులు తరబడి ఓపిక పట్టి అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే అధికారులు అప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ఇలా కాకుండా సంఘటన జరగముందే, ప్రజలకు నష్టపోక ముందే గ్రామాలలో విడిసిలను రద్దు చేయించి, ప్రజలను అవగాహన కల్పించాలని పలువురు విద్యావంతులు కోరుతున్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి

తంగళపల్లి , ప్రభాతవార్త



తంగళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా ఎంపీపీ పడిగెల మానస వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రామాయణాన్ని మధురకావ్యంగా మలిచి మానవజాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడు, ఆదికవి వాల్మీకి మహర్షిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఉన్నతమైన ఆదర్శాలను, మానవతా విలువలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని, వాల్మీకి సంస్కృతంలో మొట్టమొదట గొప్ప కావ్యాన్ని మనకు అందించారని వివరించారు. వాల్మీకి రామాయణాన్ని అనుసరించి ప్రతిఒక్కరిలో మార్పు రావాలని, గొప్పగా ఎదగాలని, ధర్మ మార్గాన్ని, వాల్మీకి బోధనను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ విజయేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ఎంపిటిసి కోడి అంతయ్య, వేణుగోపాల్‌పూర్ సర్పంచ్ కాయితి బాలయ్య, మండల పరిషత్ సిబ్బంది ఉన్నారు.

# ఎంపిటిసి బైరినేని రాము ఉదారత

తంగళపల్లి, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తంగళపల్లి మండలంలోని చిన్న లింగాపూర్ గ్రామానికి చెందిన బొలుగం రాము చికిత్స కోసం తనవతు సహాయంగా ఎంపిటిసి బైరినేని రాము పదివేల రూపాయలను ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి రాముకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కాన్షీరామ్ వర్ధంతి వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త



తంగళపల్లి మండల కేంద్రంలో బిఎస్‌పి మండల అధ్యక్షుడు గుండు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవార్ కాన్షీరాం వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కాన్షీరాం ఆశయాలను, సిద్ధాంతాలను పాటించి ఆయన అడుగుజాడల్లో నడుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ బివిఎఫ్ సురేష్, మండల ఉపాధ్యక్షులు భాస్కర్, కార్యదర్శులు నరసింహులు, భరత్, ట్రెజరర్, కిషన్, రాజు, రాజేశం, రాజు, రాజు, చందు, అజయ్, బన్నీ స్వామి, ప్రభాస్, విఘ్నేష్, సిద్ధార్థ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పద్మనగర్‌లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త



తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముడారి పోచయ్య వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం అవసరమైన జీవిత సూత్రాలను రామాయణం ద్వారా బోధించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముడారి పోచయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

## -- వెంకట్ రెడ్డి



ఓదెల, ప్రభాత వార్త: టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పెద్దపల్లిలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా కేంద్రమైన పెద్దపల్లి తదితర ప్రాంతాల ప్రజల చిరకాల వాంఛ పెద్దపల్లి నుండి కూనారం వెళ్ళే రోడ్డు మార్గాన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం కావాలని గత కొన్ని ఏళ్ళ నుండి ఎదురుచూస్తున్నటువంటి కోరిక మన పెద్దపల్లి అభివృద్ధి ప్రధాత, నిరంతర శ్రమజీవి దాసరి మనోహర్ రెడ్డి చొరవతో మన కళ నెరవేరుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈనెల 10 సోమవారం రాష్ట్ర మంత్రి ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎంపి వెంకటేష్ నేత, జడ్‌పి చైర్మన్ పుట్ట మధుకర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన మహోత్సవం, బహిరంగ సభ మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఓదెలలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి యూత్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు భోగే కుమార్ మాట్లాడుతూ.... కృషి ఉంటే మనుషులు రుషులవుతారని, మానవాళికి తెలియజేసిన వారు వాల్మీకి మహర్షి శ్రీరాముని చరిత్రను 24 వేల శ్లోకాలతో శ్రీ రామాయణంగా మనకందించిన మహానుభావుడైన వాల్మీకి మహర్షి మనందరికి నిత్యం పూజనీయుడు సర్వంనీయుడు అట్టి మహానుభావుని జయంతి ఉత్సవాన్ని ఆదివారం ఓదెలలో వాల్మీకి మహర్షి యూత్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భోగే కుమార్, రాజు, కుమారస్వామి, రమేష్, శ్రీను, శేఖర్, అనిల్, నవీన్, రాకేష్, సాయి కుమార్, చర్రి, దీలిప్, సతీష్, వివేక్‌నందన్ పాల్గొన్నారు.

# ఓబులాపూర్ లో అక్రమ టేకు కలప స్వాధీనం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ఓబులాపూర్‌లో అక్రమ కలపను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. గ్రామంలోని విఎస్ఎస్ పరిధీతో పాటు ఆనుకున్న కొంత పట్టా భూమిలో కలప దుంగలు నిల్వ ఉన్నట్లు సమాచారాన్ని తెలుసుకున్న అధికారులు వాటిని స్వాధీనపరుచుకున్నారు. ఒకప్పుడు రాష్ట్రంలోనే ఓబులాపూర్ గ్రామం విఎస్ఎస్‌లో ప్రథమ స్థానం గుర్తింపు లభించగా ఈ అటవీ ప్రాంతంలో కొందరు టేకు చెట్లపై కన్నేసి దొంగ చాటుగా నరికి రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా అడవి విస్తీర్ణం ఎక్కువ ఉండడంతో పాటు అక్రమార్కులు పథకం ప్రకారం టేకు చెట్లు నరికివేసి వాటి దుంగలను రవాణా చేసేందుకు సిద్దం చేసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే రంగంలోకి దిగి అటవీ ప్రాంతంతో పాటు ప్రైవేటు భూములను పరిశీలించి అక్కడ నిలువ ఉన్న టేకు దుంగలను ఓలాపూర్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి రత్న ఆధ్వర్యంలో సిబ్బంది స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కాగా ఈ నిల్వలకు పాల్పడిన వారిపై విచారణ జరుపుతున్నట్లు సెక్షన్ అధికారి రత్న తెలిపారు. కాగా అటవీ అధికారులు రెండు ప్రాంతాలలో సుమారు 50 వరకు టేకు దుంగలను స్వాధీన పరుచుకున్నారు.

# మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

తిమ్మాపూర్,ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల నూతన పద్మశాలి సంఘ కార్యవర్గాన్ని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాగా ఆదివారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పద్మశాలి సంఘ ఆవరణలో తిమ్మాపూర్ మండల పద్మశాలి సంఘం కొత్తగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గానికి మల్లాపూర్ పద్మశాలి సంఘ సభ్యులు ఈ రోజు ఘనంగా వారికి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు బుధారపు శ్రీనివాస్, అఖిల భారత పద్మశాలి పురోహితుల సంఘం నుండి చిలుక నరసప్ప, మండల అధ్యక్షులు గూడూరు రమేష్ ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కులం అనేది అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. పద్మశాలీలలో నిరుపేదలుగా ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కానీ ఎగ్జామినేషన్ ఫీజులు గాని కళాశాల అడ్మిషన్లతో పాటు అన్ని సౌకరత్యాలను కల్పించేందుకు సంఘం తోడ్పడుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో గత పద్మశాలి కుల బాంధవులు ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం జిల్లా నుండి వచ్చిన ముఖ్య అతిథులతో పాటు తిమ్మాపూర్ మండల కార్యవర్గానికి మల్లాపూర్ గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గూడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి కోమటి ఋషికేశ్, ఉపాధ్యక్షులు మామిడాల రమేశ్, దేవుసాని సంపత్, బైరి చంద్రమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ అడిచెర్ల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు సకినాల సత్తయ్య, పడాల రాజశేఖర్, వాసం సంతోష్, గుంటుకు కనకయ్య, గౌరవ అధ్యక్షులు జక్కని రవీందర్ లను సన్మానించడం జరిగింది.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని వైద్య ఖర్చుల కోసం పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మండల కేంద్రానికి చెందిన రేకుంట్ల సమ్మయ్యకు 60వేల రూపాయలు, కోరే రాజేశంకు 60వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో ఆదివారం కమాన్‌పూర్ స్థానిక బస్టాండ్ వద్ద లబ్ధిదారులకు బిఆర్ఎస్ పార్టీ కమాన్‌పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ఎపూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు నీల రాజయ్య, నాయకులు నీలం శ్రీనివాస్, ఇనగంటి జగదీశ్వర్ రావు, గుర్రం లక్ష్మిమల్లు, గడప క్రిష్ణమూర్తి, జంగపల్లి లక్ష్మణ్, కాస రవి, కమ్మగోని అనిల్, దాసరి రాంచందర్, గొడిశెల స్వామి, రాజయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలత కేంద్రంలో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం రాత్రి ముస్లిం సోదరులంతా స్థానిక మసీదులో జాగారం నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలను చేశారు. ఆదివారం ఉదయం ర్యాలీని మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్ జెండా ఊపి ప్రారంభించారు. కమాన్‌పూర్, గుండారం, కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద నుంచి కమాన్‌పూర్ వరకు చేరుకుంది. అనంతరం స్థానిక ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో సహపంక్తి భోజనాలను చేశారు. ఈ కార్యక్రమంలో నజీబ్, లల్లూ, అహ్మద్, ఇక్బాల్, సుహేల్, అఫ్రోజ్, అఫ్జల్, షానవాజ్ తదితరులున్నారు. ద్వారా ఒత్తిడి పెంచుతున్నట్లు ప్రసాద్ తెలిపారు.

## కేంద్ర ఆర్థిక ఫైనాన్స్ కమిటీ సభ్యునిగా క్రిష్ణయ్య నియామకం పట్ల హర్షం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బిసి వర్గాల మార్గదర్శకుడు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజయ్య సభ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్యకు కేంద్ర ఆర్థిక ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. రాజ్యసభ సభ్యునిగా ఎగువ సభలో తన గళాన్ని వినిపించి బిసిలు రాజ్యాధికార దిశలో చేస్తున్న క్రిష్ణయ్య సేవలు మరులేనివని ప్రసాద్ అన్నారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని, జనాభా ప్రాతిపదికన బిసి రిజర్వేషన్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వంపై జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్రిష్ణయ్య ద్వారా ఒత్తిడి పెంచుతున్నట్లు ప్రసాద్ తెలిపారు.

## తనేజిమ్ అహెలె సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు

గోదావరిఖని, ప్రభాతవార్త.



మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజును పురస్కరించుకొని తనేజిమ్ అహెలె సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. గోదావరిఖని గాంధీనగర్‌లోని నురాని స్కూల్ నుంచి ఊరేగింపు చేపట్టారు. ఈ ఊరేగింపు తనీమ్ అధ్యక్షులు మహ్మద్ షరీఫ్ నాయకత్వంలో చేపట్టారు. ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ అలీ మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రబ్బీల్ అవ్వల్ నెలను గొప్ప నెలగా వివరించారు. ఈ నెలలోనే మహ్మద్ ప్రవక్త జన్మించడం జరిగిందని, ప్రవక్త ఒక్క ముస్లింలకే కాదు మొత్తం మానవాళికి ఆదర్శమూర్తిగా, ధనిక, పేద అనే బేధం లేకుండా, కుల బేధం లేకుండా అందరినీ ఐకమత్యంగా నడవాలని అల్లాహ్ ఆదేశాలను అందరికీ తెలియపరిచిన గొప్ప వ్యక్తి అని, ఇలాంటి గొప్ప మానవతా మూర్తి, మహోన్నతమైన వ్యక్తి ప్రవక్త జన్మదినోత్సవ వేడుకలను ప్రపంచ మానవాళి మొత్తం ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఊరేగింపులో సురాని మసీద్ అధ్యక్షులు రియాజ్ బేగ్, మక్క సమీద్ అధ్యక్షులు షేక్ అలీ, జమ్మ మసీద్ అధ్యక్షులు ఖాసీం, మదీన మసీద్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ జాని, తనీమ్ అహెలె సున్నత్ వల్ జమాత్ కమిటీ సభ్యులు సర్వర్ హుస్సేన్, హబీబ్బీగ్, జాకీర్ హుస్సేన్, హుస్సేన్ చిస్తి, మీర్ జాకీర్, మహ్మద్ మున్వర్, మీర్ ఫయాజ్ అలీ, సయ్యద్ మెయిన్, ఇలియాజ్ ఖాద్రి, లియాఖత్ అలీ బేగ్,జానీ, ఆగ్రతాజ్, నాజీమోద్దిన్, జాకీర్ నజీమ్ తదితరులున్నారు.

## బహుజనులకు రాజ్యాధికారం రుచి చూపించిన గొప్ప దర్శకుడు కాన్షిరాం

ముత్తారం, ప్రభాతవార్త.



భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా బహుజన రాజకీయాలను అందికీ పరిచయం చేసి, రాజ్యాధికారం రుచి చూపించిన గొప్ప దర్శకుడు బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షి రాం అని పార్టీ మంథని నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి ఏట సంపత్ అన్నారు. ఆదివారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో కాన్షిరాం 16వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్ర పటానికి ఏట సంపత్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేసి బహుజనులకు రాజకీయ చైతన్య స్ఫూర్తిని నింపారని, ఓట్లు మావి, సీట్లు మీవా అని దేశంలో రాజకీయ ప్రకంపనలు కాన్షిరాం సృష్టించారని అన్నారు. బిఎస్‌పి స్థాపించిన అనతి కాలంలోనే జాతీయ పార్టీగా తీర్చిదిద్ది దేశంలోనే అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రిని చేసిన బహుజనులకు రాజ్యాధికార రుచి చూపిన గొప్ప మార్గదర్శకుడు కాన్షిరాం అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ ముత్తారం మండల కన్వీనర్ మంతెన రాజు, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి మర్రి బానేష్, బిఎస్‌పి నాయకులు బూడిద అజయ్, తాండ్ర సన్ని, బూడిద రాకేష్, మిర్జల రాకేష్, మంథని సంతోష్, సందీప్, మహేష్, చరణ్, రాజయ్య, విజయ్ తదితరులున్నారు.

## ఉన్నత విద్యకు దాతలు సహకరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తన ఉన్నత విద్యకు దాతలు సహకరించాలని పెద్దపల్లికి చెందిన ఇంటర్ విద్యార్థి కప్పుల పవన్ సాయి కోరాడు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాయి మాట్లాడారు.ఎంసెట్‌లో 36343 ర్యాంక్, జెఈఈలో 2803వ ర్యాంక్ సాధించినట్లు పేర్కొన్నాడు. సాయి వారణాసిఐఐటిలో సీటు పొందినట్లు వివరించాడు. కళాశాల ఖర్చులు ఏడాదికి 2.50లక్షలు అవుతుందని వాపోయాడు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపాడు. దాతలు సహకరిస్తే ఉన్నత విద్యను పూర్తి చేస్తానని విన్నవించాడు. సహాయం చేయదలుచుకున్న దాతలు 9395585517 నెంబర్‌కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సహాయం అందించాలని కోరారు.

## నేడు పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్స వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు నేడు, రేపు జరుగున్నాయని ముత్తారం ముదిరాజ్ కుల సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9గంటలకు కలశ, గణపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, నవగ్రహ పూజ, కళశస్థాపన, అగ్నిప్రతిష్ట, హోమం కార్యక్రమం, తదుపరి హారతి, తీర్థప్రసాదాల వితరణ కార్యక్రమాలు ఉంటాయని, అదేవిధంగా మంగళవారం ఉదయం 8గంటలకు అభిషేకం, అలంకరణ, బలిహరణ, హారతి, తీర్థ ప్రసాద వితరణ, మొదటి బోనం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పెద్దమ్మ తల్లి కృపకు పాత్రులు కావాలని కోరారు. పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవానికి ఆహ్వానిస్తూ ముదిరాజ్ కులస్థులు, పెద్ద మనుషులు ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, దరియాపూర్ సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనులకు ఆహ్వానపత్రికలను అందజేశారు. ఆహ్వానించిన వారిలో మల్యాల శంకర్, సిద్ధ శ్రీను, అనుము వీరాస్వామి తదితరులున్నారు.

## సిఐటియు జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.




సిఐటియు పెద్దపల్లి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని శ్రామిక్ భవన్‌లో సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా 3వ మహాసభలు డిసెంబర్ 10, 11 తేదీలలో ఎన్టీపీసీ ప్రాంతంలో జరపాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగిందని జిల్లా కార్యదర్శి ఎ.ముత్యం రావు తెలిపారు. మహాసభల జయప్రదం కోసం ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించాలని ఈసందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మెండే శ్రీనివాస్, కోశాధికారి ఎం.రామాచారి, నర్మెట్ల నర్సయ్య, బూడిద గణేష్, వెంకటస్వామి తదితరులున్నారు

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణ బిజెపి కార్యాలయంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో మహా కవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణం వంటి మహాగ్రంథాన్ని మానవాళికి అందించిన గొప్ప రచయిత వాల్మీకి మహర్షి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, నాయకులు అన్నారం శ్రీనివాస్ పాల్గొన్నారు.



# పోరాట యోధునికి ఘన నివాళి

- ✶ నివాళులర్పించిన భీం మనుమడు
- ✶ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కుమ్రం భీం గిరిజన గుండుల్లో సదాస్మరణీయుడు
- ✶ రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త







కుమ్రం భీం సమాధి వద్ద పూజలు చేస్తున్న అధికారులు, నాయకులు



మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న భీం మనుమడు సోనేరావు

**కెరమెరి, ప్రభాతవార్త**

ఆదివాసిల ఆరాధ్య దైవం రైతాంగ సాయుధ పోరాట వీరుడు కుమ్రం భీం గిరిజన గుండేల్లో సదా స్మరణీయుడని రాష్ట్ర అటవీ,పర్యావరణ, సాంకేతిక,న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంధ్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం కుమ్రం భీం 82వ వర్ధంతి సందర్భంగా కెరమెరి మండలంలోని జోడేఘాట్ గ్రామంలో కుమ్రం భీం సమాధి వద్ద జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , ఉట్నూర్ ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి , అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఎమ్మెల్సీ దండె విఠల్‌తో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ నిజాం పరిపాలనలో రైతుల సంక్షేమం కోసం విరోచిత పోరాట చేశారని, భీం చేసిన సేవలు మరువలేనివని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తు భీం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అమరుడు కుమ్రం భీం పోరాట ప్రదేశం జోడేఘాట్‌ను అన్ని హంగులతో అభివృద్ధ చేయడం జరిగిందన్నారు. భీం స్మారక చిహ్నం స్మృతివనం, 25 కోట్ల రూపాయలతో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేసి భీం పోరాట పటిమను భవిషత్ తరాలకు



తెలియపర్చే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. హట్టి నుండి జోడే ఘాట్ వరకు రోడ్డు, రెండు పడకల గదులు, ఆశ్రమ పాఠశాల నిర్మాణం, అనేక సౌకర్యాలను కల్పించారని తెలిపారు. జీవో నెం. 3ను న్యాయ పరంగా అమలు చేసేందుకు సుప్రీంకోర్టులో కేసు వేసి పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడి ఒడ్డున ట్యాంక్ బండ్‌పై కుమ్రం భీం విగ్రహాన్ని ప్రతిష్టించడంతో ఆదివాసిల ఆత్మగౌరవాన్ని తెలిపేలా 55 కోట్ల రూపాయలతో ఆదివాసి



వర్ధంతి సభలో పాల్గొన్న ప్రజలు

భవనాన్ని నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు. గిరిజనులకు విద్య,ఉపాధి అవకాశాల్లో 6శాతం ఉన్న రిజర్వేషన్‌లను పదిశాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఆదివాసిల ఆరాధ్యదైవం కుమ్రం భీం చేసిన పోరాటాల సేవలకు గుర్తుగా ఈ జిల్లాలకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాగా నామకరణం చేసుకున్నామని తెలిపారు. జిల్లాలోని వట్టి వాగు , కుమ్రం భీం చెలిమెల వాగు ప్రాజెక్టుల సమస్యలు ఉండడం వాస్తవమేనని దానికి పరిష్కారానికి కృషిచేయడంతో పాటు రెండవ దశలలో మరికొన్ని చెక్‌డ్యామ్‌లు నిర్మాణానికి త్వరలోనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. హట్టి నుండి జోడేఘాట్ వరకు ప్రజల సౌకర్యార్థం 5 కోట్ల రూపాయల వ్యయంతో 15 కిలోమీటర్ల మేర తారురోడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. గిరిజనులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పోడు భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో సమన్వయ కమిటిలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రస్తుతానికి పోడు భూముల సర్వే పనులు కొనసాగుతున్నాయని కోర్టు తదుపరి ఉత్తర్వులను అనుసరించి అర్హులైన గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల జారీ చేయడం చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా దండారి ఉత్సవాలను కోటి రూపాయలతో మంజూరు చేశామని స్థానిక నేతల విజ్ఞప్తి మేరకు ఆదివాసిల గూడాలలో నూతనంగా ఆదివాసిల వంద దేవాలయాల నిర్మాణాలకు గాను ఒక్కో దేవాలయానికి 10లక్షల చొప్పున మంజూరు చేసేందుకు దేవాదాయశాఖ అనుమతి ఇచ్చిందన్నారు. గిరిజన తెగల మధ్య ఉన్న సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరించే విధంగా కృషిచేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ రచించిన పాట సీడిను ఆవిష్కరించారు. ఈ పాట తెలంగాణ సంస్కృతిక సారథి సభ్యులు స్వరపర్చగా రాష్ట్ర మంత్రి ఐకేరెడ్డి కుమ్రం భీం వర్ధంతి వేడుకల సందర్భంగా ఆవిష్కరించారు. డీపిఆర్ఓ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వర కల్పన చేసినట్లు సాంస్కృతి సారధి సభ్యులు వివరించారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహిత కనక రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ధినేష్‌కుమార్, మాజీ ఎంపి నగేష్, ఐసీడీఎస్ చైర్మన్ పద్మశ్రీ కనకరాజు, భీం మనుమడు సోనేరావు, భీం వర్ధంతి నిర్వహణ కమిటి సభ్యుడు పెందూర్ మోహన్, కెనరా బ్యాంక్ సిబ్బంది, జ డ్పి ్ట ి ని లు , ఎ ం పి పి లు , ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల



కళాకారుల ఆటాపాట..









# ఘనంగా కుమ్రంభీం 82వ వర్ధంతి





**లోకేశ్వరం, ప్రభాతవార్త**

ఆదివాసుల ఆరాధ్యదైవమైన కొమురంభీం 82వ వర్ధంతి వేడుకలు ఆదివారం రోజు ఘనంగా జరుపుకున్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలోనఇ ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రమైన లోకేశ్వరంలో ఆదివారం రోజున ఆదివాసుల ఆరాధ్యదైవం కొమురంభీం 82వ వర్ధంతి వేడుకలను నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కొమురంభీం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు ఉమ్మడి ఆదిలాబాద్ అడవులలో గోండు, ఆదివాసీల కుటుంబంలో జన్మించాడు. ఆదివాసుల్లో జల్ జమీన్ జంగల్ అంటూ ఉద్యమ జ్వాల రగిలించిన విప్లవ యోధుడు. అడవుల్లో నివసిస్తూ గిరిజనులపైన పెత్తనం దారుల ఆధిపత్యాన్ని అడ్డుకున్న ఉద్యమకారుడు స్వతంత్ర గోండు రాజ్యం కోసం పోరాడిన వ్యక్తి కొమురంభీం అని అన్నారు. ఆదివాసుల హక్కుల కోసం అహర్నిషలు స్పందించిన ఏకైక వ్యక్తి కొమురంభీం అని, భూస్వామ్య వ్యవస్థను రూపుమాపి భూమి హక్కుల సాధన కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాటాన్ని ఉధృతం చేసి ఆంగ్లేయుల గుండెల్లో నిద్రపోయాడని, తొలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చురుగ్గా పాల్గొని ముఖ్యపాత్ర పోషించారన్నారు. కొమురంభీం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, భౌతికంగా ఆయన మన మధ్యన లేకపోయినా బలహీనవర్గాల హృదయాలలో ఎప్పటికీ చిరస్మరణీయంగా చెరగని గుర్తుగా ఉండిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, సంఘం పెద్ద మనుషులు అన్నారం గంగాధర్, అల్లోల చిన్న సాయిలు, గోనేటి భోజన్న, నీలగిరి గంగాధర్, మెట్టు నరేష్, దత్తు, రవి, గోనేటి జగదీష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**ముథోల్, ప్రభాతవార్త**

ముథోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో ఆదివారం కుమ్రం భీం 82వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నాయకపోడ్ సంఘం ఆధ్వర్యంలో కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వర్ణలత దత్తు, సంఘం పెద్దలు నిమ్మ పోతన్న, ఉదయ్‌కుమార్, నారాయణ, సాయినాథ్, గంగన్న, భూమేష్, లక్ష్మణ్, ముత్తన్న, ముత్యం, నరేష్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఆదివారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్‌లు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, జిజిసిడిఓ రాజేశ్వర్, టీఎన్జీవో అధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి రవి, బిసి సంక్షేమ శాఖ కార్యాలయం ఏవో ఖాలిక్ అహ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేస్తున్న అదనపు కలెక్టర్

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాచకొండ సాగర్, ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆదర్శ పురుషుడు రాముడి రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహించుకోవడం గర్వకారణమని అన్నారు. వాల్మీకి బోయవాడిగా జీవితం ప్రారంభించి మహర్షి అయ్యారన్నారు.

**ముథోల్, ప్రభాతవార్త**

ముథోల్ మండల కేంద్రంలోని కొలిగల్లీలో హిందూ ఉత్సవ సమితి, వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూజలు చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వమార్షి శ్రీ వాల్మీకి నిరంతరం రామ నామ జపంతో రామాయణాన్ని రచించి ప్రసిద్ధి గాంచి ప్రసిద్దుఉడుఅయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు బోయిడి అనిల్, గౌరవ అధ్యక్షుడు ధర్మపురి సుదర్శన్, వీడిసి చైర్మన్ బానోళ్ల బాబు, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్ , సమితి ఉపాధ్యాక్షులు గడ్డం సుభాష్, దేవోజి, భూమేష్, పోతన్న, సోమేష్ పటేల్, రోళ్ల రమేష్, గంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేస్తున్న బిజేపీ నాయకులు, వేడుకల్లో పాల్గొన్న హిందూ ఉత్సవ సమితి, వాల్మీకి సంఘం నాయకులు

# నిర్మల్ వార్త





## విజ్ఞానంతోనే ప్రపంచాన్ని జయించిన గొప్పమేధావి అంబేద్కర్: ఎమ్మెల్యే

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

విజ్ఞానంతోనే ప్రపంచాన్ని జయించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలో ఆదివారం రోజు నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి విఠల్‌రెడ్డి మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిన్న తనంలోనే అనేక అవమానాలు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే గొప్ప మేధావిగా గుర్తింపు పొందాడని తెలిపారు. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి దళితులకు అనేక హక్కులను పొందుపర్చారని తెలిపారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ద్వారానే దళితులు ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. ప్రతీయువకుడు అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని గొప్పగా ఎదగాలని తెలిపారు. దళితులు ఉన్నత చదువులు చదువుకుంటేనే ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని, తమ పిల్లలను గొప్పగా చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పి చైర్మెన్ లోలం శ్యాంసుందర్, సర్పంచ్ కపిల్ సౌజన్య, ఎంపిటిసి జైసాగర్ రావు, మేడే శ్రీధర్, ప్రజాప్రతినిధులు, యువతీ,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధుపై అధికార పార్టీ ప్రతినిధులు బహిరంగ చర్చకు రావాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

దళితబంధుపై అధికార పార్టీ నేతలు బహిరంగ చర్చకు రావాలని ఎస్సీ సెల్ ప్రసిడెంట్ సంతోష్ తెరాసా నాయకులకు సవాల్ విసిరారు. ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దళితబంధుపై అధికార పార్టీ నేతలు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. దళిత మహిళను మంత్రి నిండు సభలో అవమానిస్తే స్పందించని దళిత ద్రోహులు దళితులందరికీ న్యాయం చేయాలని, మహేశ్వర్‌రెడ్డి దీక్ష చేస్తే విమర్శలు చేయడం సిగ్గుచేటని ఎద్దేవచేశారకు. తెరాసాలోని దళిత నేతల తీరుతో నిర్మల్ నియోజకవర్గంలోని యావత్ దళిత సమాజం సిగ్గుతో తలదించుకుంటుందని అన్నారు. మంత్రి స్వగ్రామమైన ఎల్లపెల్లిలో ఒక న్యాయం మిగతా గ్రామాలకు ఇంకో న్యాయం అని ప్రశ్నించారు. మీ గ్రామాల్లో ఒకరిద్దరికీ ఎందుకు దళితబంధు ఇస్తున్నారు అని ప్రశ్నించారు. దళితబంధు తమకు ఎందుకు రాదు అని ఒక దళిత మహిళ ధైర్యం చేసి మంత్రిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయిస్తారా, అలాంటప్పుడు తెరాసాలోని దళితులు ఎందుకు మాట్లాడలేదని ఎదురు ప్రశ్నించారు. తెరాసాలోని దళిత నేతల తీరును చూసి నిర్మల్ నియోజకవర్గం సిగ్గుపడుతుందని ఎద్దేవచేశారు. దళితులను అరెస్ట్ చేస్తే అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసే దళిత నాయకులు దేశంలో ఎక్కడా నివసించరు. ముందుగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి టీఆర్ఎస్ దళిత నేతలకు దమ్ముంటే ధైర్యముంటే దళిత వార్డులు తిరిగి మా ఇష్టం వచ్చిన వాళ్లకి దళితబందు ఇస్తామని మాట చెప్పి చూడండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రసిడెంట్ సుంకరి చందు, నిర్మల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# భీం స్ఫూర్తితో హక్కుల సాధన కోసం పోరాడుదాం





**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

జల్, జంగల్, జమిన్ కోసం అశువులుబాసిన కుమ్రం భీం స్ఫూర్తితో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుదామని టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ పిలుపు నిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీయూడబ్ల్యూజే(ఐజేయు) కార్యాలయంలో కుమ్రం భీం 82వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ప్రతీ ఒక్కరు కలిసి కట్టుగా ముందుకు రావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా నాయకులు అబ్దుల్ హన్నన్, రమేష్, నితేష్, రాందాస్, సురేష్‌చారి, విజయ్‌కుమార్, నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

***ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..***

**కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త**

ఆదివాసిల ఆరాధ్య దైవం కుమ్రం భీం 82వ వర్ధంతిని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తలండి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి స్థానిక డాడానగర్ చౌరస్తాలోని కుమ్రం భీం విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తలండి లక్ష్మణ్ మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తన జాతి కోసం నైజాం ప్రభుత్వంతో విరోచితంగా పోరాటం చేసి తన ప్రాణాలర్పించిన వీరుడు కుమ్రం భీం అని అన్నారు. జిల్లాలోని ఆదివాసిలందరూ కుమ్రం భీంను ఆదర్శంగా తీసుకుని జాతికి జరిగే అన్యాయాల గురించి పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు స్థానిక ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుర్గం విస్తారు. జిల్లా నాయకులు పోర్సెట్టి నాందేవ్, కర్పెత రాజారామ్, టీడబ్ల్యూయు జిల్లా అధ్యక్షులు సిహెచ్ ప్రసాద్, ఆనంద్ పాల్గొన్నారు.



# జర్నలిస్టుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, ఇతరాత్ర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం (ఈనెల 10) డిమాండ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కుమ్రం భీం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, రాజశేఖర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు సోమయ్య, ప్రదాన కార్యదర్శి పున్నయ్య ఆదేశాల మేరకు ఈ డిమాండ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మరోసారి సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి





**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, డీఆర్ఓ సురేష్‌లు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ జయంతి వేడుకలను బీసి సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీసి సంక్షేమశాఖ అధికారి సత్యనారాయణరెడ్డి వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు మోరేశ్వర్, బీసి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజా కార్యాలయంలో ఆదివారం జల్ జంగల్ జమిన్ కోసం పోరాడిన ఆదివాసుల ఆరాధ్యదైవం కుమ్రం భీం వర్ధతి, సంస్కృత సాహిత్యంలో ఆదికవి, రామాయణ మహా కావ్యాన్ని లిచంచిన జ్ఞానిధి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా బీజేపి నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రదాన కార్యదర్శి కొంగ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్‌రావు, సిందం శ్రీనివాస్, భాజపా జిల్లా దళిత మోర్చా ప్రదాన కార్యదర్శి డోంగ్రి అరుణ్‌కుమార్, చిప్పకుర్తి శ్రీనివాస్, జాడి దీపక్, డోంగ్రి కార్తిక్, కొండ తిరుపతి, శ్రీకాంత్, జాఫర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**మంచిర్యాల వార్త**

## కౌటాల ఎస్ఐగా ప్రవీణ్

**కౌటాల, ప్రభాతవార్త**

కౌటాల ఎస్ఐగా ప్రవీణ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కౌటాల ఎస్ఐగా విధులు నిర్వహించిన మనోహర్ బదిలీపై లింగాపూర్ వెళ్లగా ఆయన స్థానంలో లింగాపూర్‌లో విధులు నిర్వహించిన ప్రవీణ్ కౌటాల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు మండల ప్రజల సహకారం ఎళ్లవేళలా ఉండాలన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా, అక్రమ దందాలు చేపట్టిన తెలియజేయాలని, పోలీసులు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

## గౌతమ బుద్ధుని విగ్రహ ఆవిష్కరణ

**భైంసారూరల్, ప్రభాతవార్త**

భైంసా మండల కేంద్రంలోని బడ్‌గాం గ్రామంలో ఆదివారం ముథోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ఆవిష్కరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమ బుద్దుని యొక్క శాంతి మార్గంలో ఆయన చెప్పిన బాటలో ప్రతీ ఒక్కరు నడావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బి. నారాయణరావు పటేల్, బి. మోహన్‌రావు పటేల్, ఎం.సాయిలు, జి. ప్రభాకర్, బి. బాజిరావ్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎస్ఐకి సన్మానం

**పెంబి, ప్రభాతవార్త**



ముథోల్ నుంచి బదిలీపై వచ్చి పెంబి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించి సాయికిరణ్‌ని మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా తస్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పర్వతాల లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి దేశరాజు నారాయణ, మండల కార్యదర్శి మోహన్, నరేందర్, పురుషోత్తం, జగన్, సత్యం, రాజన్న, నరేష్, యూత్ సభ్యులు నర్సింహచారి, రంజిత్, సాయి, శ్రీనివాస్, శ్రీకాంత్, కృష్ణమాచారి పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త**

మహహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలో ముస్లీంలు మిలాద్ ఉన్ నబి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జామియా మసీద్ నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా ముస్లీం మత పెద్దలతోపాటు యువకులు, చిన్నారులు భారీ శాంతిర్యాలీ నిర్వహించారు. ముస్లీంలకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ముస్లీంలకు శీతలపానియాలను పంపిణి చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా లారీ చౌరస్తాలో తాజుద్దీన్ ఫౌండేషన్ ఆద్వర్యంలో స్వీట్లు పంపిణి చేశారు. ఆయా కార్యాక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, జిల్లా టీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్ షరీఫ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సుభాన్, నాయకులు కీర్తి శ్రీనివాస్, మాజీద్, నయీం తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్‌కు ఘనసన్మానం

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆద్వర్యంలో హుజురాబాద్‌లోని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాసు,నివాసంలో మార్యదపూర్వకంగా కలిసి,పూల బోకే,శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అందరికి దళిత బంద్ ఇవ్వాలని కోరడమైనది అలాగే గిరిజన బందు కూడా ఇప్పించాలని కోరడమైనంది సానుకూలంగా స్పందించిన ఆయన సీఎం కేసీఆర్ దళితుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు కార్యక్రమం దళితులందరూ సద్వినియోగం చేసుకోని వ్యాపారవేత్తలుగా ఆర్థిక ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరేల్లి మల్లేష్, రాష్ట్ర నాయకులు,గుగ్గుళ్ల ఉదయ్‌కుమార్, సంకే రామ్మూర్తి,తదితరులు పాల్గొని త్వరలోనే జరగబోయే తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర ఆవిర్భవ సభకు ఆహ్వానిస్తున్నాట్లు రాష్ట్ర నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పెరిక సంఘం అధ్యక్షుడిగా రాజేందర్

తిమ్మాపూర్,ప్రభాతవార్త :



తిమ్మాపూర్ పెరిక సంఘం అధ్యక్షుడిగా మాదన రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం తిమ్మాపూర్ కేంద్రంలో సంఘం సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నికున్నారు. అధ్యక్షుడిగా మాదన రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా దుండే మోహన్, ఉపాధ్యక్షుడిగా పోతరాజు దేవేందర్, క్యాషియర్ దుండే వీరశేఖర్, సబ్ క్యాషియర్ దుండే వీరశేఖర్, సబ్ క్యాషియర్ దుండే దేవరాజు, ముఖ్య సలహాదారునిగా మాదన మహేష్ చంద్ర, సలహాదారుడిగా చింతం రాజు, మీడియా రిప్రెసెంటేటివ్ గా మీస రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ సంఘం నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని, అదేవిధంగా తన నియామకానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ కుల సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎంపీపీ కేతిరెడ్డి వనితదేవేందర్‌రెడ్డి, సర్పంచ్ దుంద్ర నీలమ్మ, ఎంపీటీసీ మమత టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతి రెడ్డి దేవేందర్‌రెడ్డి లు అభినందించారు.

## ఉపాధి పని పైసల కోసం ఎదురుచూపు

### నెలలు గడుస్తున్నా ఖాతాల్లో జమ కాని పైసలు

నడికూడ,ప్రభాతవార్త:

కరువు పని పైసల కోసం ఉపాది కూలీలు ఎదురుచూస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద కుటంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించే ఉద్యేశంతో కేంద్ర ప్రభుత్వం ఉపాది హామీ పథకం ప్రవేశపెట్టింది.గ్రామాల్లోనే జాబ్ కార్డు ఉన్న వారికి సంవత్సరంలో 100 రోజులు పని కల్పించి వెంటనే సంబందిత కూలీ ఖాతాలో వారు చేసిన పనికి రోజుల వారిగా డబ్బులు జమ చేయాల్సి ఉండగా నెలలు గడుస్తున్నా ఉపాది కూలీల ఖాతాలో డబ్బులు జమ కాలేదు.నడికూడ మండలంలోని గ్రామాల్లో పని చేసిన ఉపాది కూలీలు చేసిన పనికి పైసల కోసం ఎదురుచూస్తున్నారు.సంబందిత అదికారుల చుట్టు తిరుగుతున్నారు.మండల కేంద్రానికి చెందిన పలువురు ఉపాది కూలీలు తమకు ఇంత వరకు కరువు పైసలు పడ్తలేవని అధికారులు అడిగినా ఎలాంటి సమాదానం లేదని తమ భాదను వెల్లడిస్తున్నారు.ఉపాది పనిలో భాగంగా గ్రామల్లో చెరువు పూడికతీత,హరితహారం మొక్కలు నాటామని ఎండలో సైతం పనులు చేసినా సమయానికి డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారు.చేసిన పనికి ఖాతాల్లో ఎపుడు జమ అవుతాయోనని ఎదురుచూస్తున్నారు. ఉన్నతాధికారులు పటి ్టంచుకొని ఉపాది కూలీల డబ్బులు ఖాతాల్లో జమయ్యే విదంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



రామాయణాన్ని రాసిన వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఎలిగేడు బోయ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా బోయ వాల్మీకి సంఘం అధ్యక్షుడు గుడుగుల మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బోయ వాల్మీకి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వాల్మీకి కులస్థులకు ఇచ్చిన మాట తప్పినందున నల్ల బ్యాడ్జీలు ధరించి జయంతి వేడుకలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ వాల్మీకి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు భూకల సారయ్య,ముత్యాల మల్లేశం,బలంతుల ఎల్లప్పలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బహుజనులు కాన్సిరాం బాటలో నడవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

నూటికి ఎనబై ఐదుశాతం ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ అండ్ మైనార్టీలు కాన్సిరాం స్ఫూర్తితో రాజ్యాధికారం సాధించాలని బిఎస్‌పి సీనియర్ నాయకుడు కల్వల చిన్న సత్తి అన్నారు.ఆదివారం మాన్యవర్ కాన్షీరామ్ 16వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించాడు.ఈ సందర్భంగా చిన్న సత్తి మాట్లాడుతూ బహుజనులకు రాజకీయ చైతన్యం లేక అగ్రవర్ణ పార్టీల అడుగులకు మడుగులు ఒత్తుతున్నారన్నారు. నూటికి పదిహేను శాతం ఉన్న అగ్రవర్ణ పార్టీలు 85శాతం ఉన్న బహుజనుల ఓట్లతో రాజ్యమేలుతున్నారని ఇప్పటికైనా బహుజనులు చైతన్యవంతమైన కాన్సిరాం బాటలో నడిచి రాజకీయ అధికారం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు కరాటే ఉపయోగపడుతుంది

### -మీల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్

ఖిలావరంగల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త

విద్యార్థులలో ఆత్మ స్థైర్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని మీల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిటీలోని గాంధీ నగర్ అస్సీసీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కిజామి, మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోమార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ అండ్ గ్రౌడింస్ సెమీర్‌లో విద్యార్థులకు దరసా హాలీడేస్ గాను ట్రైనింగ్ క్యాంప్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ నరేష్, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ ధన్ రాజ్ హాజరయ్యారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మ రక్షణకు శరీర ధృడత్వానికి కరాటే శిక్షణ ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం కరాటే పోటీలలో గెలిచిన విద్యార్థులకు షీల్డ్‌తోపాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ మున్నా, లీనా, సన్నీ, స్టూడెంట్స్ నిహారిక, పవన్, విశాల్, పూజ, ఇంద్ర అమూల్య తదితరులున్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త



జయశంకర్ భూపాల పల్లి జిల్లా కేంద్రంలోని సుబాస్ కాలనీ రామాలయంలో ఆదివారం వాల్మీకి జయంతి వేడుకలు వాల్మీకి బోయ పట్టణ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి పూజించారు. ఈ సందర్భంగా వాల్మీకి బోయ కుల సంఘం పట్టణ కమిటీ అద్యక్షుడు మేకల కనకే మాట్లాడుతూ వాల్మీకి మహరి ్ష రామాయణం రచించిన గొప్ప ఆదికవి అని కోనియాడారు. గంగయ్య, మండల రాంబాబు, మీనుగు రవికృష ్ణ, పెండ్యాల రాజు, బొడ్డు వినోద్‌కుమార్, గుజ్జుల శ్రీను పాలో ్గన్నారు.

## (బీఆర్ఎస్) పార్టీ నుండి ఇద్దరి శాశ్వత తొలగింపు

### సోషల్ మీడియాలో వివదాస్పద వాఖ్యలు చేసినందుకు తోలగింపు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీకి చెందిన ఇద్దరు నాయకులను సోషల్ మీడియాలో ఆదివారం రోజున వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే కారణంతో పార్టీ నుండి శాశ్వత కాలం తొలగిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో అంజయ్య మాట్లాడుతూ టీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న రామంచ గ్రామానికి చెందిన దొబ్బల బాబు, నవాబుపేట గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతిలను ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ ఆదేశానుసారం టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ నుండి శాశ్వతంగా బహిష్కరించడం జరిగిందని, వారి పార్టీ సభ్యత్వాలను కూడా తొలగించనైనదని అంజయ్య తెలిపారు. ఇక నుండి మండల పార్టీకి తెలియకుండా ఎవరు ఎలాంటి కార్యక్రమాలు చేయవద్దని, ఒకవేళ కార్యక్రమాలు పార్టీకి తెలుపకుండా చేసినచో వారిపై కూడా చర్యలు తీసుకోబడతాయని పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య తెలిపారు. ఇరువురి శ్వాశ్వత బహిష్కరణ సమాచారం మండలంలో, పార్టీలో చర్చనీయంశంగా మారింది. అధికార పార్టీ కావడంతో ఏం జరుగుతుందో అని కార్యకర్తల్లో అయోమయం నెలకొంది.

## స్నేహితుల మానవత్వం పరిమళించిన వేళ

### క్లాస్‌మెట్ కుటుంబానికి 65వేల రూపాయల ఆర్థిక సాయం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన గోగూరి రవీందర్‌రెడ్డి అను యువకుడు గత వారం రోజుల కిందట డెంగీ వ్యాధితో బాధ పడుతూ మరణించిన విషయం తెలుసుకున్న తోటి చిన్న నాటి క్లాస్‌మెట్స్, మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి తోచినంతలో సాయం అందించాలని 65వేల రూపాయల ఆర్థిక నగదు సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేసి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. భవిష్యత్‌లో వారి కుటుంబానికి అండగా ఉంటామని కూడా భరోసా ఇచ్చారు. మిత్రులు అందించిన సాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, ధర్మేంధర్, అనిల్, రజినీకాంత్, రాజు, శ్రీనివాస్, నాగార్జున, రాజు, సంపత్, వెంకటేష్, ఆంజనేయులు, సంజీవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు సన్మానం

భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ఆదివారం భూపాలపల్లి డీఎస్పీ రాములు, సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ రామక్రిష ్ణ, ఎస్ఐ స్వప్నలను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు కటకం జనార్ధన్, నాయకులు దుంద్ర మల్లేష్, దేవర ముత్తు పాల్గోన్నారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో మాజీ మంత్రి కనుమూరి భేటీ

- తాజా రాజకీయాలపై చర్చ - బిఆర్ఎస్ ఆవిర్భావంపై మాట మంతి
- తిరుపతి పర్యటనలో భాగంగా తారసపడిన కనుమూరి బాపిరాజు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తిరుపతి పర్యటనలో తెలంగాణ ఎస్సీ అభివృద్ధి,మైనారిటీ సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కనుమూరి బాపిరాజులు ఒకరికొకరు తారసపడి మాట మంతి తెలుసుకున్నారు.వీరిద్దరి మధ్యలో తాజా రాజకీయాలు చర్చకు వచ్చాయి.ఒకరికొకరు పలకరింపులు జరిగాక మాటా మంతి కలిపిన కనుమూరి తెలంగాణ రాజకీయాలు వాటి ప్రభావంతో పాటు తాజాగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన భారత్ రాష్ట్ర సమితి పార్టీపై ప్రధానంగా చర్చకు వచ్చింది.దేశ వ్యాప్తంగా విస్తరించాలన్న కోణంలో జాతీయ పార్టీ వైపు వేసిన అడుగుల గురించి వాకబు చేస్తూనే పార్టీ విధి విధానాలు ఏ విధంగా ఉండ బోతున్నాయన్నది తాజా,మాజీ మంత్రుల మధ్యన జరిగిన చర్చ ఆసక్తికరంగా సాగింది.కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని సన్నిదిలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన కీలక నేతల కలయిక తిరుమలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చివరిలో తెలంగాణ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణితో పాటు కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగడం హైలెట్‌గా నిలిచింది.

# టపాసుల దుకాణాలకు అనుమతి తప్పనిసరి

- గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసే బాణ సంచా దుకాణాలలో వ్యాపారులు నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్ సూచించారు. పోలీసు నగర పాలక, అగ్నిమాపకశాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాణ సంచా విక్రయించే వ్యాపారులతోపాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అనుమతి లేకుండా అమ్మిన, బాణ సంచా నిల్వ చేసిన తయారు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణ సంచా విక్రయ దారులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# ఘనంగా శ్రీ ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి

- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన
- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శ్రీ ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి కలెక్టరేట్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవతా విలువలను,ఉన్నతమైన ఆదర్శాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని, రామాయణ మహాకావ్యాన్ని మానవాళికి అందించి,సీతారాముల జీవితాన్ని ప్రపంచానికి పరిచయం చేసి ధర్మస్థాపన గావించిన ఆదికవి అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్.లత, అరుణశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయంలో చిక్కిన యువకులు

- ఉపాధికై వెళ్లి... మోసపోయాం - మంత్రి కేటీఆర్ భరోసా



**వీర్నపల్లి, ప్రభాతవార్త:** ఉపాధి కోసం గంపెడాశలతో పొట్ట చేతబట్టుకుని ఆ యువకులు గల్ఫ్‌కు వెళ్లారు. అనుకున్న జీతం వస్తే కుటుంబాలకు ఆసరాగా ఉంటామని ఆశపడ్డారు. ఏజెంటు మాయమాటలకు విమానమెక్కి దుబాయికి వలస వెళ్లారు. కానీ అక్కడ అనుకున్న పని, వేతనం సరిగ్గాలేక నానా ఇబ్బందులు పడ్డారు. ఇదేంటని కంపెనీ నిర్వహకులను నిలదీశారు. దీనికి ఆగ్రహించిన యాజమాన్యం తాగి గొడవ చేస్తున్నారని అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇది జిల్లాకు చెందిన నలుగురు యువకుల దుస్తితి... అరవింద్, స్వామి, అనిల్, రాములతో పాటు నిజామాబాదుకు చెందిన నరేందర్‌లు ఏజెంటు మోసానికి బలయ్యారు. సిరిసిల్ల, వేములవాడ పరిధిలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. మంచి ఉద్యోగమని నమ్మబలకడంతో ఏజెంటుకు డబ్బులిచ్చి ఐదు నెలల క్రితం దుబాయికి వెళ్లారు. బెసిక్ వేతనం ఇవ్వకపోవడంతో కంపెనీ యాజమాన్యాన్ని నిలదీశారు. దీనికి ఆగ్రహించిన వారు పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించారు. దీంతో మూడు రోజులుగా పస్తులుంటున్నామని యువకులు ఆవేదన చెందారు. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో తాగేందుకు నీరు కూడా లేదని వాపోయారు. ఇంటి నుంచి పైసలు తెప్పించుకుని స్వదేశానికి వచ్చేందుకు విమాన టికెట్‌ను బుక్ చేసుకున్నామని తెలిపారు. ఇంటికొద్దామని అనుకుని విమానాశ్రయానికి చేరుకున్న యువకులను బయటకి పంపించారు. దీంతో ఆవేదన చెందిన యువకులు ఆదుకోవాలని కోరుతూ మంత్రి కేటీఆర్‌కు స్వీయ విడియోని తీసి పంపించారు. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ంత్రి కేటీఆర్ స్పందించారు. యువకుల్ని వెనక్కి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలంటూ కార్యాలయ సిబ్బందికి సందేశాన్ని పంపించారు. దీంతో ఇండియన్ ఎంబసీ నుంచి యువకులకు ఫోన్ వచ్చినట్లు తెలిపారు. తెలిసిన వారి వద్ద తలదాచుకున్నట్లు వార్తతో పంచుకున్నారు.

# 3 రోజులుగా తిండి, నీళ్లు లేక అల్లాడుతున్నం ఆదుకోండి

మొదటి పేజీ తరువాయి



ఈ మేరకు విదేశాంగ శాఖ మంత్రిత్వ కార్యాలయానికి స్వయంగా లేఖ రాశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన గుగులోతు అరవింద్, గద్దల స్వామి, అనిల్, రాములుతో పాటు నిజామాబాద్ జిల్లా నర్సింగపల్లి గ్రామానికి చెందిన నరేందర్‌లకు దుబాయిలో పెద్ద ఉద్యోగం ఇస్తానని ఆశజూపి వారి వద్ద పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసిన స్థానిక ఏజెంట్.. వారిని అక్రమంగా దుబాయి పంపి చేతులు దులుపుకున్నారు. అయితే దుబాయిలో తాను పంపిన సంస్థ ఉద్యోగం ఇవ్వకపోవడం, దుబాయి ఎయిర్‌పోర్టు అధికారులు స్వదేశానికి పంపేందుకు అంగీకరించకపోవడంతో గత మూడు రోజులుగా ఏం చేయాలో దిక్కుతోచక అల్లాడుతున్నారు. తమను ఆదుకోవాలంటూ సిరిసిల్ల జిల్లాలోని తమ స్నేహితులకు మొర పెట్టుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న బండి సంజయ్ వెంటనే ఆయా యువకుల పాస్ పోర్టు వివరాలు తెప్పించుకుని విదేశాంగ శాఖ కార్యాలయానికి పంపడంతో పాటు తక్షణమే వారిని స్వదేశానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ లేఖ రాశారు.

# ట్రావెల్స్ నగరాల నుండి జిల్లా కేంద్రాలకు రావడం అభినందనీయం

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నగరానికే పరిమితమైన ట్రావెల్స్ రంగం జిల్లా కేంద్రానికి రావడం అభినందనీయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణంలో గుండేటి చంద్రదీప్ ఏర్పాటు చేసిన ట్రావెల్ బన్నీ షోరూమ్ ఆదివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి పెద్ద నగరాల్లో విదేశి ప్రయాణం,ఉపాధికోసం విదేశాలకు వెళ్లేందుకు,టూర్స్ కోసం వెళ్లాలంటే అక్కడికి వెళ్లి బుక్ చేసుకోవాలంటే ఇబ్బందులు పడేవారని,దాంతో మధ్యవర్తులను సంప్రదించేవారని తెలిపారు.చంద్రదీప్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ట్రావెల్ బన్నీ పేరిట కార్యాలయం ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతవాసుల ఇబ్బందులను తొలగించినవారవుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ట్రావెల్ నిర్వాహకులు గుండేటి చంద్రదీఫ్,మాట్లాడుతూ మా ద్వారా కస్టమర్లకు విదేశి ప్యాకేజి టూర్లు అందుబాటులో ఉన్నాయని,కస్టమర్లకు లాడ్జింగ్,బోర్డింగ్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మంచాల కృష్ణ,సిరిసిల్ల శ్రీనివాస్,టివి సూర్యం,కళాశ్రీ గుండేటి రాజు,ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్‌రెడ్డి,గుండెటి చంద్రశేఖర్,గుండేటి రంజిత్ కుమార్,రుద్రాంగి గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అడవి జంతువులను వేటాడిన దుండగులు

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కడ్లపల్లి,చెర్లపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో వ్యణ్య మృగం (దుప్పి)ని విద్యుత్ తీగలతో దుండగులు వేటాడి చంపారు.ఈ సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేయగా వేటాడి చంపిన దుండగులను రెడ్డి గంగులు,తోడేటి శేఖర్,గంగధరి వెంకటేష్‌లుగా గుర్తించారు.ఈ ముగ్గురిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేసి కేసు నమోదు చేసిన అటవీ శాఖ అధికారులు సెక్షన్ ఆఫీసర్ గంగారాం,బీట్ ఆఫిసర్ పాషా,బెసి క్యాంప్ అధికారులు రాఘుపతి రాజేశ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ ఆస్పత్రిలో పసికందు మృతి



**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస ్పత్రిలో పసికందు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. హర్షిణి కుటుంబ సభ్యులు వివరాల ప్రకారం మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామానికి చెందిన హరికంటి కృష్ణమూర్తి భార్య హర్షిణిని రెండు రోజుల క్రితం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవం నిమిత్తం వచ్చింది. శనివారం రాత్రి హర్షిణికి ప్రసవం చేయగా ఆడపిల్ల జన్మనివ్వగా, పాప చనిపోయిందని వైద్యులు తెలపడంతో కంగుతిన్నారు. దీంతో ఆదివారం ఉదయం బాధితురాలి కుటుంబ సభ్యులు ఆస ్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతో పాప మృతి చెందిందంటూ ఆందోళన చేపట్టారు. వైద్యులు, పోలీసుల నచ్చచెప్పడంతో గొడవ సద్దుమనిగింది. ఈ విషయమై ఆస్పత్రి డాక్టర్‌లను వివరణ కోరగా పుట్టిన పాప ఉమ్మ నీరు ఎక్కువగా మింగడంతో శ్వాస ఇబ్బందులు వచ్చాయని, పిల్లల ఆస్పత్రి సమక్షంలో వైద్యం నిర్వహించినప్పటికీ పాప ప్రాణాలు రక్షించలేకపోయామన్నారు. ఇలాంటి ఇబ్బందులు వంద మంది పిల్లలో పది మందికి వస్తాయని, పాప మృతి పట్ల తాము సైతం తీవ్ర దిగ్భాంతికి